

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
బుధవారం | 08 నవంబర్ 2023 | www.navatelangana.com

పోలింగ్‌కు ఏర్పాట్లు చేసుకోవాలి

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్ర శాసనసభ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేపట్టాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ జిల్లా ఎన్నికల అధికారులకు సూచించారు. మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎన్నికల నిర్వహణ తీరుతెన్నులపై జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో సీఈఓ సమీక్షించారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ఈ నెల 10వ తేదీతో ముగియ నున్నందున, పోలింగ్ నిర్వహణ కోసం ఈవీఎంలను సిద్ధం 2లో...

ఓటేసి మెతుకుసీమ సత్తా చాటాలి

- జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రాజర్షిషా



నవతెలంగాణ - మెదక్

జిల్లాలో ఉన్న ఓటర్లందరూ తమ ఓటు హక్కు వినియోగించుకొని మెతుకుసీమ సత్తా చాటాలని మెదక్ జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజర్షి షా, మెదక్ జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని పేర్కొన్నారు. నేను కచ్చితంగా ఓటు వేస్తాను మీరు ఓటు వేయండి అనే నినాదంతో మంగళవారం మెదక్ నూతన కలెక్టరేట్ నుండి రాందాస్ చౌరస్తా వరకు ఆయా శాఖ అధికారులు, కళాశాల విద్యార్థులతో కలిసి సైకిల్ 2లో...

ఎన్నికల ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్

- పోలింగ్ గదులలో సదుపాయాలపై సమీక్ష



నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్

తెలంగాణ శాసనసభ సాధరణ ఎన్నికల ప్రక్రియలో భాగంగా మంగళవారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రశాంత్ జే పాటిల్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో శాసనసభ ఎన్నికలకు సంబంధించి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గదులను పరిశీలించారు. జిల్లాలో 4 నియోజకవర్గాల పోలింగ్ బూత్‌లలో గల సామాగ్రి, మెటీరియల్ రూమ్‌లో ఎలక్షన్ కమీషన్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాలు నిక్షిప్తం 2లో...

టికెట్ల కొట్లాట





- దామోదర్, జగ్గారెడ్డి మధ్య వార్
- పటాన్‌చెరులో తిరగబడుతున్న కాట శ్రీనివాస్
- రూ.100 కోట్లకు టికెట్ అమ్ముకున్నారని ఆరోపణ
- రేవంత్‌రెడ్డి ఇల్లు ముట్టడించిన కాట అనుచరులు
- నారాయణఖేడ్‌లో సంజీవరెడ్డి అలక
- నర్సాపూర్‌లో గాలి అనిల్‌కుమార్ నామినేషన్

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

కాంగ్రెస్‌లో టికెట్ల కొట్లాట నడుస్తోంది. పటాన్‌చెరు టికెట్ విషయం జగ్గారెడ్డి వర్సెస్ దామోదర రాజనర్సిహ మధ్య వార్‌కు దారి తీసింది. వంద కోట్లు తీసుకుని టికెట్ ఇప్పించారంటూ జగ్గారెడ్డిపై కాట శ్రీనివాస్ భార్య ఆరోపణలు చేశారు. అందుకు స్పందించిన జగ్గారెడ్డి వ్యక్తిగతంగా డామేజ్ చేస్తే సహించేది లేదని, రాజకీయం చూసుకుందామని కౌంటర్ ఇచ్చారు. దామోదర రాజనర్సింహ అనుచరుడైన కాట శ్రీనివాస గౌడ్‌కు టికెట్ ఇవ్వకుండా జగ్గారెడ్డి అడ్డుపడ్డాడంటూ దామోదర రాజనర్సింహ బావిస్తుండడంతో వివాదం తారా స్థాయికి చేరింది. నారాయణఖేడ్, నర్సాపూర్ టికెట్ల కేటాయింపు విషయంలోనూ కొట్లాటలు జరుగుతునే ఉన్నాయి. ప్రకటించిన అభ్యర్థులకు పట్ల తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. టికెట్లు రాని నాయకులు మేము సైతం పోటీకి సిద్ధమంటూ నామినేషన్లు వేస్తామంటున్నారు. పటాన్‌చెరు నియోజకవర్గంలో టికెట్ కేటాయింపులో తలెత్తిన పంచాయతీ భగ్గుమని మండుతోంది. బీఆర్ఎస్‌ను వీడి పార్టీలో చేరిన నీలం మధుకు అధిష్టానం టికెట్ 2లో...

నిబంధనలు సడలించాలి

నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లాలో అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా సభలు సమావేశాలు ర్యాలీలు నిర్వహించడానికి 48 గంటలు ముందస్తుగా పరిమిషన్ తీసుకోవాలనే నిబంధనను సడలించి 24 గంటలకు పరిమితం చేయాలని సీపీఎం సంగారెడ్డి జిల్లా కార్యదర్శి జి.జయరాజ్ కోరారు. మంగళవారం ఆయన జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. 48 గంటల ముందస్తుగా పర్మిషన్ అనడంతో అనేక 2లో...

జిల్లాలో 112 కేసులు

జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్

నవతెలంగాణ-సంగారెడ్డి



నిబంధనల మేరకు సంగారెడ్డి జిల్లాలో 112 కేసులలో రూ.4,08,15,470/- సీజ్ చేశామని, 98 కేసులకు సంబంధించి రూ.2,47,04,470 విడుదల చేశామని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ తెలిపారు. జిల్లాలో 2లో...

కాంగ్రెస్‌కు అవకాశం ఇస్తే రాష్ట్రాన్ని అమ్ముకుంటరు

రాష్ట్ర మంత్రి హరీశ్‌రావు

నవతెలంగాణ జోగిపేట

కాంగ్రెస్ పార్టీకి ఇప్పుడు అవకాశం ఇస్తే రాష్ట్రాన్ని అమ్ముకుంటారని రాష్ట్ర మంత్రి హరీశ్‌రావు అన్నారు. మంగళవారం లక్ష్మీ నరసింహ గార్డెన్‌లో బీఆర్ఎస్ నియోజకవర్గస్థాయి బూత్ కమిటీ సభ్యుల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. పటాన్చెరు టికెట్ రూ.100 కోట్లకు అమ్ముకున్నట్లు విమర్శలు వస్తున్నాయన్నారు. అందోల్‌లో చంటి లోకల్‌ను గెలిపించుకోవాలని పిలుపు నిచ్చారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో పదికి పది మంది ఎమ్మెల్యే లను గెలిపించు కోవాలన్నదే నా 2లో...



ఫిట్‌నెస్‌లేని బస్సులపై చర్యలు తీసుకోండి

నవతెలంగాణ జహీరాబాద్



అనుమతులు లేకుండా నడిపిస్తున్న ఇండస్ యూనివర్సల్ స్కూల్ బస్సులపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఆర్టీవో జయప్రకాశ్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి 2లో...

కాంగ్రెస్‌కు అవకాశం ఇస్తే రాష్ట్రాన్ని అమ్ముకుంటరు

(మొదటి పేజీ తరువాయి)

ఉద్దేశమన్నారు. కాంగ్రెస్‌లో కుర్చీలా కోట్లాట ఎప్పటికి పోదు అన్నారు. బీఆర్ఎస్ పార్టీలో ఒకడే లీడర్ ఒకటే మాట అని స్పష్టం చేశారు. అందోల్ లో కాంగ్రెస్ లీడర్ అలకబునిండట, పెద్దరికంతో వాళ్లకు వీళ్లకు సిటు ఇప్పిస్తా అని మాట ఇచ్చిడు.. ఇప్పుడు భంగపడ్డడు అని అన్నారు. అందుకే ఆ అందోల్ నేత ఆగం ఆగం అయితుండు అని అన్నారు.రేగోడ్ మండలంలో బీఆర్ఎస్ కు మెజారిటీ ఇప్పిస్తే సంగారెడ్డి జిల్లా లో కలిపేలా నేను కృషి చేస్తా అని హామీ ఇచ్చారు. సంగారెడ్డిని జిల్లా చేయలేదు, తలాపన సింగురు ఉన్న త్రాగునీరు, సాగు నీరివ్వలేదు అని, అలాంటి కాంగ్రెస్కు మనం ఎందుకు ఓటయ్యాలి అన్నారు. తల్లి లాంటి బిఆరెస్ పార్టీ పై కాంగ్రెస్, బీజేపీ కుట్రలు చేస్తే అన్నదమ్ముల్లా కలిసి ఐక్యంగా ప్రతిఘటించాలి అన్నారు. కాంగ్రెస్, బిజెపిని నమ్మితే రిస్కుల పడ్డట్టే. అన్నారు. గత 30 ఏళ్లుగా కాంగ్రెస్ కు అధికారం ఇస్తే కాంగ్రెసోళ్ళు ఎం చేశారు అని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ ను గెలిపిస్తే ప్రభుత్వ పథకాలన్నీ ఆగిపోతాయి అన్నారు. కెసిఆర్ పాలనలో రైతు విలువ, భూమి విలువ పెరిగింది అని గుర్తు చేశారు. రాష్ట్రంలో కోటి కుటుంబాలకు రూ.5 లక్షల బీమా వర్తింపజేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ బిబి పాటిల్, అందోల్ నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జ్ ఎమ్మెల్సీ ఫారుఖ్ హుస్సేన్, ఎమ్మెల్యే అభ్యర్థి చంటి క్రాంతి కిరణ్, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ మఠం బిక్షపతి, మార్క్ఫెడ్ డైరెక్టర్ జగన్మోహన్ రెడ్డి, జడ్పీ చైర్మన్ పర్సన్ మంజూశ్రీ జైపాల్ రెడ్డి,, రైల్వే బోర్డు మెంబెర్ కాశినాథ్, బిఆరెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రాహుల్ కిరణ్, జోగిపేట మార్కెట్ కమిటి ఛైర్మెన్ పల్లె సంజీవయ్య, ఆయా మండలాల పార్టీ సీనియర్ నాయకులు నారాయణ, లింగన్నతో పాటు నియోజకవర్గ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వానివన్నీ దౌర్జన్యాలే

నవతెలంగాణ-బెజ్జంకి

తెలంగాణ ప్రజలు ఇచ్చిన పదేండ్లాధికారంలో బీఆర్ఎస్ ప్రభుత్వానివన్నీ దౌర్జన్యాలేనని, మానకొండూర్ నియోజకవర్గంలో అభివృద్ధి పేరున అడ్డుగోలుగా ప్రజాధనాన్ని ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ దోపిడీ చేశారని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, మానకొండూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కవ్వంపల్లి సత్యనారాయణ ధ్వజమెత్తారు. బేగంపేట గ్రామంలో సోమవారం ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ తన ఎన్నికల ప్రచారంలో ఎంపీటీసీ భర్త పోతిరెడ్డి మధుసూధన్ రెడ్డిపై చేసిన అనుచిత వ్యాఖ్యలను కవ్వంపల్లి సత్యనారాయణ మంగళవారం ఖండించారు. బేగంపేట గ్రామంలోని అంబేడ్కర్ విగ్రహం చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడారు. కాంగ్రెస్ అండదండలతో గెలిచిన వారిని, కాంగ్రెస్‌లో పదవులు అనుభవించి కేవలం ప్రజాధనం దోపిడీయే ప్రధాన కర్తవ్యంగా బావించి వారిని బీఆర్ఎస్ పార్టీలో చేర్చుకుని అక్రమాలకు కేరాఫ్‌గా నిలుస్తున్న చరిత్ర ఎమ్మెల్యే రసమయి తన అనుచరులదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాయకులు ఒగ్గు దామోదర్, ముక్కీస రత్నాకర్ రెడ్డి, జనాగం శంకర్, మానాల రవి, దోనే వెంకటేశ్వర్ రావు, సోమ రాంరెడ్డి, అక్కరవేణి పోచయ్య, మధుసూదన్‌రెడ్డి, స్వామి, పులి రమేశ్, లింగాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఫిట్‌నెస్‌లేని బస్సులపై చర్య తీసుకోండి

(మొదటి పేజీ తరువాయి)

నరసింహారెడ్డి మాట్లాడుతూ రంజోల్‌లోని నక్షత్ర వెంచర్లో గల ఇండస్ యూనివర్సల్ స్కూల్‌లో రిజిస్ట్రేషన్‌కాని, ఫిట్నెస్ లేని, ఇన్సూరెన్స్ లేని బస్సులను నడుపుతున్నారని ఆరోపించారు. దీంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని తెలిపారు. ఫిట్నెస్, రిజిస్ట్రేషన్ లేని బస్సులను నడుపుతున్న వారిపై చర్య చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డివిజన్ నాయకులు ఆకాష్ ,శంకర్, కోటేశ్వరరావు, పాల్రాజ్ తదితరులు పాల్గొన్నారు.

పర్మిషన్ నిబంధనలను సడలించాలి

(మొదటి పేజీ తరువాయి)

రకాల ఇబ్బందులు వస్తున్నాయని తెలిపారు. ఆన్లైన్లో పాటు డైరెక్ట్‌గా పర్మిషన్ ఇచ్చే విధంగా అనుమతించాలని కోరారు. ఆన్లైన్లో అందుబాటులో లేకపోవడం వలన చాలా రకాల ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందన్నారు. సామాన్యుడికీ పర్మిషన్ అందుబాటులో ఉండాలన్నారు. ఇందుకు డైరెక్‌గా ఆర్‌వోలు అనుమతి ఇచ్చే విధంగా తక్షణమే మార్పు చేయాలని కోరారు.

జిల్లాలో 112 కేసులు

(మొదటి పేజీ తరువాయి)

ఇప్పటివరకు రూ.50 వేలు మించి ఆధారాలు లేకుండా తీసుకెళున్న 112 మంది వ్యక్తుల నుంచి రూ.4,08,15,470 సీజ్ చేయడం జరిగిందని, అందులో ఇప్పటివరకు సరియైన ఆధారాలు సమర్పించిన 98 మందికి రూ.2,47,04,470 నగదు విడుదల చేసినట్లు తెలిపారు. మిగిలిన 14 కేసులలో సీజ్ చేసిన రూ.1,61,11,000లకు సంబంధించి సంబందితులు ఆధారాలను జిల్లా గ్రీవెన్స్ కమిటీలో సమర్పించి డబ్బును విడుదల చేసుకోవాలని సూచించారు. ఏవేని సందేహాల నివృత్తికి జిల్లా గ్రీవెన్స్ కమిటీ కన్వీనర్ మోహన్ రెడ్డి సెల్ ఫోన్ నెంబర్ 8978588552లో సంప్రదించాలని తెలిపారు.

కాంగ్రెస్‌లో.. టికెట్ల కొట్లాట

(మొదటి పేజీ తరువాయి)

ప్రకటించింది. దీంతో సంగారెడ్డి కాంగ్రెస్‌లో విభేదాలు భగ్గుమంటున్నాయి. గత ఎన్నికల్లో పోటీ చేసి పార్టీ కోసం పనిచేసిన కాట శ్రీనివాస్‌కు టికెట్ ఇవ్వాలనిన దామోదర రాజనర్సింహ పట్టుపట్టారు. ఎఐసీసీ సభ్యులుగా ఉన్న ఆయన మాట నెగ్గలేదు. బీఆర్ఎస్ నుంచి వచ్చిన నీలం మధుకు టికెట్ ఇవ్వాలని సంగారెడ్డి ఎమ్మెల్యే జగ్గారెడ్డి పట్టుపట్టారు. రేవంత్‌రెడ్డి ద్వారా నీలం మధుకు టికెట్ వచ్చేలా చూశారు. దీంతో నీలం మధు ముదిరాజ్ వర్సెస్ కాట శ్రీనివాస్ గౌడ్ మధ్యనే కాకుండా జగ్గారెడ్డి వర్సెస్ దామోదర రాజనర్సింహ మధ్య వార్‌గా మారింది.

జగ్గారెడ్డి నీలం మధు నుంచి వంద కోట్ల డబ్బులు తీసుకుని రేవంత్‌రెడ్డితో కలిసి టికెట్ అమ్ముకున్నారంటూ కాట శ్రీనివాస్ భార్య ఆరోపించారు. కష్టపడి పార్టీని కాపాడిన కాట శ్రీనివాస్ అభిమానుల గుండెలపై కాంగ్రెస్ అధిష్టానం తన్నిందని నిప్పులు చెరిగారు. జగ్గారెడ్డి, రేవంత్‌రెడ్డీలకు డబ్బులు కావలంటే మేం కూడా ఇస్తాం కదా అంటూ నిలదీశారు. కాట అనుచరులు మంగళవారం హైదరాబాద్‌లోని రేవంత్‌రెడ్డి ఇంటిని ముట్టడించారు. ఆయన దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. టికెట్ మార్చకపోతే ఊరుకోబోమంటూ ఆందోళనకు దిగారు. జగ్గారెడ్డి, దామోదర మధ్య తలెత్తిన విభేదాల నేపథ్యంలో సంగారెడ్డి, అందోల్‌లో ఎవరు ఎవరికి నష్టం చేస్తారో అనే చర్చ ఆ పార్టీలో మొదలైంది. నీలం మధుకే బీఫాం ఇస్తే కాట శ్రీనివాస్ కాంగ్రెస్‌కు సహకరించడం సాధ్యం కాదని చెబుతున్నారు. అలాగే నీలం మధును మార్చితే ఆయన అనుచరులు కూడా కాంగ్రెస్‌కు దూరం అయ్యే అవకాశంలేకపోలేదంటున్నారు. దామోదర రాజనర్సింహ ప్రతిపాదించిన రెండు టికెట్లు ఇవ్వనందున ఆయన కాంగ్రెస్ పార్టీకి గుడ్‌బై చెబుతారంటూ ప్రచారం సాగుతోంది.

నారాయణఖేడ్‌లో సంజీవరెడ్డి అలక

నారాయణఖేడ్ టికెట్ విషయంలోనూ దామోదర రాజనర్సింహ సక్సస్ కాలేదంటున్నారు. ఆయన అనుచరుడుగా ఉన్న సంజీవరెడ్డికి నారాయణఖేడ్ టికెట్ ఇస్తారనే ప్రచారం సాగింది. సంజీవరెడ్డికి టికెట్ ఇస్తే బీఆర్ఎస్‌కు గట్టిపోటీ ఇస్తారని, గెలుపు కాంగ్రెస్ వైపు ఉంటుందనే చర్చ నడిసింది. తీరా సురేష్ షేట్కర్‌కు టికెట్ ఇవ్వడంతో ఆ నియోజకవర్గంలో సంజీవరెడ్డి అనుచరులు కంగుతిన్నారు. అనుచరులతో సమాలోచనలు చేసి ఓ నిర్ణయం తీసుకునే అవకాశముందంటున్నారు. షేట్కర్‌కు సంజీవరెడ్డి సహాకరించడం సాధ్యం కాదనే చర్చ కూడా ఉంది. సుదీర్ఘ కాలం నారాయణఖేడ్ రాజకీయాల్లో ఆ రెండు కుటుంబాల మధ్య తీవ్రమైన విభేదాలున్నాయి. అందుకే వారు కలవడం అనేది సాధ్యం కాదంటున్నారు.

నర్సాపూర్‌లో గాలి అనిల్ నామినేషన్

నర్సాపూర్ టికెట్ ఆశించిన గాలి అనిల్‌కుమార్‌కు టికెట్ రాలేదు. దీంతో ఆయన అలకబూనారు. వారం రోజులుగా టికెట్ మార్చాలని కోరినా అధిష్టానం పట్టించుకోలేదు. దీంతో ఆయన రెబల్‌గా పోటీకి సిద్ధమవుతున్నారు. బుధవారం నామినేషన్ వేయనున్నట్లు ప్రకటించారు. ఆవుల రాజిరెడ్డికి టికెట్ ఇవ్వడంతో ఆశావాహులైన అనిల్‌కుమార్, అంజనేయులు, రవిందర్‌రెడ్డి లాంటి వాళ్లంతా ఒక్కటయ్యారు. రాజిరెడ్డికి సహాకరించేది లేదంటూ అల్టిమేటం జారీ చేశారు. అన్నట్లుగనే గాలి అనిల్‌కుమార్ నామినేషన్ వేస్తే కాంగ్రెస్ ఓట్లు చీలే ప్రమాదముంటని ఆ పార్టీ శ్రేణులు చెబుతున్నారు.

ఓటేసి మెతుకుసీమ సత్తా చాటాలి

(మొదటి పేజీ తరువాయి)

ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మెదక్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజర్షి షా, మెదక్ జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని మాట్లాడుతూ నవంబర్ 30న జరిగే పోలింగ్‌లో ఎన్నికల కమిషన్ నియమ నిబంధనల ప్రకారం పండుగ వాతావరణంలో ఓటర్లందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వెలువైనప్పటి నుండి జిల్లాలో అన్ని గ్రామాలలో ఓటు హక్కును వినియోగించుకోవాలని అనేక అవగాహన కార్యక్రమలు చేపట్టినట్లు పేర్కొన్నారు. మెదక్ జిల్లాలో 579 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. నిష్పక్షపాత%శీ%గా, స్వచ్ఛందంగా ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా మెదక్, నర్సాపూర్ లో ఉన్న ఓటర్లందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల కమిషన్ గుర్తించిన 13 రకాల గుర్తింపు కార్డులను తమ వెంట తీసుకుని వెళ్లి పోలింగ్ సిబ్బందికి సహకరించాలని కోరారు. 18 సంవత్సరాల నిండి కొత్తగా ఓటు హక్కు పొందిన ఓటర్లందరూ తమ ఓటు హక్కును వినియోగించుకొని సత్తా చాటాలన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు కీలకమని దాన్ని సద్వినియోగం చేసుకుంటే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా పోలింగ్ రోజు ఎక్కడికి వెళ్లకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓట్లు వేస్తామని రాందాస్ చౌరస్తాలో ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అడిషనల్ ఎస్పీ మహేందర్, డీఎస్పీ ఫణీందర్, జిల్లా యువజన క్రీడా అధికారి నాగరాజు, డీడబ్ల్యువో బ్రహ్మాజీ, డిపివో సాయిబాబు, డీఏవో గోవింద్, జమ్లు నాయక్, జిల్లా సైన్స్ అధికారి రాజి రెడ్డి ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

పోలింగ్‌కు ఏర్పాట్లు చేసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

చేసుకోవాలన్నారు. ఇప్పటికే మొదటి ర్యాండమైజెషన్ ద్వారా ఈవీఎంలను శాసనసభ నియోజకవర్గ కేంద్రాలకు తరలించడం జరిగిందని, ఈ నెల 18 న సెకండ్ ర్యాండమైజెషన్ నిర్వహించాలని సూచించారు. నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ పూర్తయిన మీదట అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని, అదేవిధంగా బ్యాలెట్ పత్రాల ముద్రణలోనూ ఎలాంటి తప్పులు జరగకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. అభ్యర్థులు ఎక్కువగా ఉన్నచోట, వారి సంఖ్యకు అనుగుణంగా ఈవీఎంలను వినియోగించాలని సీఈఓ సూచించారు. పోలింగ్ నిర్వహణకు సంబంధించి చేయాల్సిన పనులు ఏమిటీ, చేయకూడనివి ఏమిటీ అనే అంశాలపై పోలింగ్ విధుల్లో పాల్గొంటున్న వారందరికి స్పష్టమైన అవగాహన ఉండాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో కనీస మౌలిక సదుపాయాలు ఉండాలని, పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని, సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలన్నారు. వెబ్ క్యాస్టింగ్ కోసం ఎంపిక చేసిన వారికి శిక్షణ తరగతులు నిర్వహించాలన్నారు. తనిఖీల సందర్భంగా నగదు, ఇతర వస్తువులను సీజ్ చేసే సమయంలో పూర్తి పారదర్శకతను పాటిస్తూ, నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాలని, సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. సువిధ యాప్ ద్వారా ఎన్నికల ప్రచార సభలు, సమావేశాలు, ఇతర కార్యకలాపాల కోసం వచ్చే దరఖాస్తులను వెంటవెంటనే పరిశీలిస్తూ నిబంధనలకు లోబడి ఉన్న వాటికి నిర్ణీత గడువులోపు అనుమతులు మంజూరు చేయాలని, అనుమతుల జారీలో జాప్యం చేయరాదని సూచించారు. ఒకవేళ దరఖాస్తులను తిరస్కరిస్తే, అందుకు గల కారణాలను స్పష్టంగా తెలియజేయాలని తెలిపారు. 1950 టోల్ ఫ్రీ, సి.విజిల్, కంట్రోల్ రూమ్ ల ద్వారా వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించి చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా నుండి వీడియో కాన్ఫరెన్సులో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ శరత్, ఎస్పీ రూపేష్, అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, అదనపు ఎస్పి అశోక్, నోడల్ అధికారులు, డిఆర్ఓ నగేష్, ఎన్నికల విభాగపు సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికల ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి)

అయిన పుస్తకాలు, వాల్ పోస్టర్, పాంప్లేట్స్, ట్రంక్ బాక్స్ తదితర సామాగ్రి, ఓటింగ్ కంపార్ట్ మెంట్‌లను పరిశీలించారు. మీడియా సెంటర్ గదిలో ఎలక్షన్ కమీషన్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాల ప్రకారం సెంటర్‌లో అన్ని ఉండేలా చూసుకోవాలని, పలు రికార్డులు నిర్వహణ విధానం రోజు వారిగా చేసే పనుల గుర్చి ఎంసిఎంసి కన్వీనర్ డిపిఆర్ఓ రవికుమార్‌కి తెలిపారు. ఎస్ఎస్ టి చెక్ పోస్ట్ వెబ్ కాస్టింగ్, సెక్టోరియల్ ఆఫిసర్ల వాహనాల జిపిఎస్ ట్రకింగ్ ఎల్లప్పుడూ కంటిన్యూగా జరగాలని ఈడిఎం ఆనంద్‌కి సూచించారు. కలెక్టరేట్ ప్రాంగణం చుట్టూ ఎలాంటి చెత్త చెదారం లేకుండా శుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, కలెక్టరేట్ ఏవో రహమాన్, ఎలక్షన్ సూపరింటెండెంట్ రామేశ్వర్, డిటి శ్రీనివాస్ ఉన్నారు.

హరీశ్‌రావుకే మా ఓటు

నవ తెలంగాణ-సిద్దిపేట అర్బన్

అభివృద్ధికి మారుపేరు, కార్యసాధకుడు సిద్దిపేట బీఆర్ఎస్ అభ్యర్థి హరీశ్ రావుకే తమ ఓటు అంటూ సిద్దిపేట అర్బన్ మండలం ఏన్సాన్ పల్లి గ్రామానికి చెందిన మున్నూరు కాపు సంఘం సభ్యులు ఏకగ్రీవ తీర్మాన పత్రాన్ని మంగళవారం స్థానిక సర్పంచ్ రవీందర్ గౌడ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు మాట్లాడుతూ సిద్దిపేట అభివృద్ధికి ఆకర్షితులమై తమ ఓటును మరో పార్టీకి వేయకుండా బీఆర్ఎస్ పార్టీకే వేయడానికి సిద్ధమయ్యామని తెలిపారు.

కాంగ్రెస్ ప్రచారం

నవతెలంగాణ-వర్గల్

గజ్వేల్ నియోజకవర్గం ఆత్మగౌరవాన్ని సిద్దిపేట నాయకులకు తాకట్టు పెట్టే నాయకులు కావాలా తేల్చుకోవాలని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే తూముకుంటా నర్సారెడ్డి అన్నారు. సిద్దిపేట జిల్లా వర్గల్ మండల పరిధిలోని గౌరారం గ్రామంలో మంగళవారం ప్రచారాన్ని నిర్వహించారు. నియోజకవర్గం అభివృద్ధి కోసం అనుక్షణం తపించే కాంగ్రెస్ పార్టీ కావాలా, ఫామ్ హౌస్‌కే పరిమితమయ్యే బీఆర్ఎస్ పార్టీ కావాలో ప్రజలు తెలుసుకోవాలన్నారు. బిఆర్ఎస్ పార్టీ పాలన ఏమి చేయలేదని పేర్కొన్నారు. మాజీ ఎంపీటీసీ మోహన్, పొన్నాల నర్సారెడ్డి, గోవర్ధన్ రెడ్డి, నందు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ నియోజకవర్గం పరిధిలోని హుస్నాబాద్, అక్కన్నపేట, భీమదేవరపల్లి మండలాల నుంచి కాంగ్రెస్, బీజేపీ, బీఎస్పి నాయకులు మంగళవారం హుస్నాబాద్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే సతీష్ కుమార్ ఆధ్వర్యంలో గులాబీ కండువా కప్పుకొని పార్టీలో చేరారు. అక్కన్నపేట మండల బీఎస్పీ మండలాధ్యక్షులు అరవిర్‌తో పాటు 20మంది కార్యకర్తలు, హుస్నాబాద్ మండలం పొట్లపల్లి గ్రామం నుంచి 10మంది వివిధ పార్టీల నాయకులు ,చౌటపల్లి గ్రామం నుంచి 20 మంది కాంగ్రెస్ పార్టీని వీడి గులాబీ కండువా కప్పుకున్నారు. భీమదేవరపల్లి మండలం నుంచి గౌడ సంఘం నాయకులు 20 మంది బీఆర్ఎస్ పార్టీలో చేరారు.

దుబ్బాకపై ఎగిరేది కాంగ్రెస్ జెండా

నవతెలంగాణ-మిరుదొడ్డి

కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న సమయంలో దళిత పేద, బడుగు బలహీన వర్గాలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందించిందని దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకట్ గౌడ్ అన్నారు. అక్బర్ పేట భూంపల్లి మండలం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చెరుకు శ్రీనివాస్ రెడ్డి గెలుపు ఖాయమని, మెజార్టీయే లక్ష్యంగా కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అక్బర్‌పేట్ భూంపల్లి మండల అధ్యక్షులు అక్కపల్లి బాల్ నర్సాగౌడ్, ఉపాధ్యక్షులు గజాబింకర్ అశోక్, జనరల్ సెక్రెటరీలు కోరంపల్లి యాదవారెడ్డి, చాట్లపల్లి బాలగౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అన్నబోయిన బాలనర్సు తదితరులు పాల్గొన్నారు.

యువజన మండల ఉపాధ్యక్షుల నియమాకం

నవతెలంగాణ-బెజ్జంకి

దాచారం గ్రామానికి చెందిన అమరగొండ రాజు కాంగ్రెస్ పార్టీ యువజన మండల ఉపాధ్యక్షులుగా నియమాకమయ్యారు. మంగళవారం మండల పరిధిలోని గాగీల్లపూర్ గ్రామంలో ఎన్నికల ప్రచారంలో రాజుకు కవ్వంపల్లి సత్యనారాయణ నియమాకపత్రం అందజేశారు. నాయకులు ఒగ్గు దామోదర్, రత్నాకర్ రెడ్డి, కృష్ణ,చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, రంగోని రాజు, కత్తి రమేశ్, శానగొండ శరత్, వడ్లకొండ శ్యాం పాల్గొన్నారు.

భారీ మెజారిటీతో కేసీఆర్‌ను గెలిపించాలి



తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ బొంది రాఘవెందర్‌గౌడ్

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

రాష్ట్రంలోని ప్రతి నిరుపేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ పనిచేస్తున్నారని అలాంటి సీఎం కేసీఆర్ మన ఎమ్మెల్యే కావడం మనందరి అదృష్టమని తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ బొంది రాఘవెందర్‌గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం మున్సిపల్ పరిధిలోని రావెల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ బీఆర్ఎస్‌కు ఓటేయాలని కోరారు. ఈ ప్రచారంలో మున్సిపల్ పార్టీ అధ్యక్షులు సరాఫ్ సతీష్‌చారి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ దీపక్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీనివాస్, కౌన్సిలర్ రాజు, శ్రీదర్‌చారి, బామని అంజయ్య వెంకటేష్, నాయకులు రఘుపతి, బొంది వెంకటేష్‌గౌడ్, నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే గ్రామాల అభివృద్ధి



కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి

నవ తెలంగాణ-కౌడిపల్లి

కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి చెందుతుందని నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని కూకుట్లపల్లి, భుజిరంపేట వెంకటాపూర్, మహమ్మద్ నగర్, కొత్త చెరువు తండా మనంంతాయపల్లి, తాండ పీర్యాతాండ, సలాబత్ పూర్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో రాజిరెడ్డి మాట్లాడుతూ ప్రజలు ఆశీర్వదించి అవకాశం ఇస్తే నర్సాపూర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానన్నారు. ఆరు హామీలను కచ్చితంగా అమలు చేస్తామన్నారు. గత పది సంవత్సరాలలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. ఆశీర్వదిస్తే అందరికీ అందుబాటులో ఉండి అభివృద్ధికి బాటలు వేస్తానన్నారు. ఆయా గ్రామాలలో కాంగ్రెస్ శ్రేణులు డప్పు మేళాలతో టపాసుల మోతతో రాజిరెడ్డికి ఘనంగా స్వాగతం పలికారు. జై కాంగ్రెస్ జై జై కాంగ్రెస్ అంటూ హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకురాలు చిలుముల సుహాసిని రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పట్లోరి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు రఘు పటేల్, యూత్ అధ్యక్షుడు దన్ సింగ్, నాయకులు, ప్రవీణ్ రెడ్డి, చల్లా బైరవ్, పామ్ శేఖర్, లక్ష్మణ్ నాయక్, రమేష్, పాషా, పర్వతాలు, సాలె రాములు, కిషన్ గౌడ్, అయ్యారి నర్సింలు, గోపాల్, రాములు, హీర్యా నాయక్, భారీగా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

ఆడబిడ్డగా వస్తున్న ఆశీర్వదించండి




నర్సాపూర్ బిఆర్ఎస్ అభ్యర్థి సునీతా లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-చిలిపిచేడ్

మీ ఆడబిడ్డగా వస్తున్న ఆశీర్వదించి ఎమ్మెల్యేను చేస్తే నర్సాపూర్ నియోజక వర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తామని బీఆర్ఎస్ నర్సాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి సునీతా లక్ష్మారెడ్డి రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని చిట్కుల్ చాముండేశ్వరి ఆలయంలో ఎమ్మెల్యే మదన్ రెడ్డితో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారాన్ని ప్రారంభించారు. మండలంలోని చిట్కుల్, బద్రియ తాండ, గుజిరి తాండ, గౌతాపూర్, తోప్యతాండా, గన్యతాండ, చండూర్, చిలిపిచెడ్, శీలంపల్లి, సోమక్కపేట్, రాందాస్ గూడ గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గిరిజనుల లావాణీ భూములను ప్రభుత్వం వచ్చాక పట్టాలు ఇస్తుందన్నారు. కాంగ్రెస్, బీజేపీ మాయమాటలు మోసపోవద్దని సూచించారు. నియోజకవర్గంలో కేసీఆర్ ఆశీస్సులతో మంజీరా నది తీరాన 14 చెక్కు డ్యామ్‌లు నిర్మించామన్నారు. ఇద్దరం కలిసి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అశోక్ రెడ్డి, యువ నాయకుడు రాజేందర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, మండలానికి చెందిన సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్‌లోకి చేరిక



నవతెలంగాణ-కౌడిపల్లి : బీఆర్ఎస్ పార్టీ నుంచి మాణిక్ రెడ్డి, కిషన్ గౌడ్, పరంలాల్ నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో దాదాపు 100 మందికి పైగా గిరిజనులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆవుల రాజు రెడ్డి స్వయంగా కండువా కప్పి ఆహ్వానించారు. మంగళవారం మండల పరిధిలోని కొట్టాల గ్రామపంచాయతీ పరిధిలోని బీట్ల తండా చెందిన 100 మంది గిరిజనులు బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాసరావు, మండల ఉపాధ్యక్షులు రఘు పటేల్, అధ్యక్షులు బిట్ల తండాకు చెందిన శివరాం నాయక్, చంద్ర నాయక్, లక్ష్మణ్ నాయక్, బలరాం నాయక్, శివరాం నాయక్, తదితరులు పాల్గొన్నారు.

మీడియా సెంటర్ పరిశీలన

అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-మెదక్

సాధారణ ఎన్నికలు 2023 ఎన్నికల నియమావళిలో భాగంగా మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎంసిఎంసి, మీడియా సెంటర్‌ను జిల్లా డిప్యూటీ ఎన్నికల అధికారి, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు పరిశీలించారు. జిల్లాలో చెక్ పోస్టుల వద్ద ఏర్పాటు చేసిన సిసి కెమెరాల రికార్డింగ్ పనితీరును పరిశీలించారు. సి విజిల్‌లో వచ్చిన పిర్యాదులు, వాటి పరిష్కారాలు, ఎస్ఎస్టి, ఎఫ్ఎస్టీ టీమ్ పనితీరు, మీడియాలో వచ్చే వార్తలు, పెయిడ్ న్యూస్, పత్రికా ప్రకటనలు, ఎలక్ట్రానిక్ మీడియా రికార్డింగ్ పని తీరును అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గంలో ఉన్న బ్యాంక్ అకౌంట్ సమాచారం, ఒకేసారి పెద్ద మొత్తంలో డబ్బు జమైన వారి అకౌంట్ సమాచా



రం, వాటి వివరాలు, జీఎస్టీ, ఆకౌంట్‌ల వివరాలు, ఇప్పటి వరకు సీజ్ అయిన డబ్బు, మద్యం, నమోదైన కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారులు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

స్మశాన వాటికలో ముళ్లపొదలను తొలగించిన రిటైర్డ్ ఎంప్లాయ్

నవతెలంగాణ-చిలిపిచేడ్

మండలంలోని చండూర్ గ్రామంలో స్మశాన వాటికలో ఉన్న ముళ్ళపోదలను ఎన్ఎఫ్‌సి రిటైర్డ్ ఎంప్లాయ్ మామిళ్ళ నర్సింలు తన సొంత డబ్బులతో జేసీబీతో తొలగించారు. ఈ సందర్భంగా రిటైడ్ ఎంప్లాయ్ మామిళ్ల నర్సింలు మాట్లాడుతూ తన వంతు సహాయంగా గ్రామస్తులకు ప్రతి సంవత్సరం వయోవృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశానన్నారు. స్మశాన వాటిక వద్ద గ్రామస్తులు వెళ్లాలంటే ముళ్లపోదలు చిందర వందరంగా ఉంటే జెసిబితో ముళ్లపదలను తొలగించామన్నారు. ముళ్లపొదలను తొలగించి స్మశాన వాటిను క్లీన్ చేయించిన నర్సింలుకు గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల



ఉపాధ్యక్షుడు గ్యాలబోయిన నర్సింలు, సాయిబాబా, గొల్ల మల్లేశం, కుమ్మరి రాములు, కిచన్నపల్లి పోచయ్య, మన్నే వెంకటేశం, చింతకుంట శ్రీనివాస్, ముకుంద నారాయణ, జనార్ధన్, దూదేకుల హుస్సేన్, యాదవులు, ముదిరాజ్ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ డిపార్ట్మెంట్ సేవలను ప్రతి ఇంటికి తీసుకెళ్లాలి

నవతెలంగాణ-నర్సాపూర్

పోస్టల్ డిపార్ట్మెంట్‌లో ఉన్న సౌకర్యాలు, సేవలను ప్రతి ఇంటింటికి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సంగారెడ్డి సబ్ డివిజన్ ఏ ఎస్ పి జి. సంపత్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నర్సాపూర్ ఎంపీపీ సమావేశ మందిరంలో తపాలా సేవల సమీకృత సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో నివాసం ఉంటున్న వారి అవసరాలకనుగుణంగా తపాల సేవలను విస్తరించాల్సిన ఆవశ్యకత ప్రతి ఒక్క తపాల ఉద్యోగిపై ఉందన్నారు. ఈ మేరకు వివిధ పోస్టల్ పథకాల పైన ఉద్యోగులు అవగాహన పెంచుకొని గ్రామీణ ప్రజలతో మమేకమై వారిని పొదుపు



పథకాలలో భాగస్వామ్యం చేయాల్సిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు. పసికందు నుంచి సీనియర్ సిటిజన్స్ వరకు వివిధ పోదుపు స్కీములు, ఇన్సూరెన్స్ పథకాలు ఉన్నాయని చెప్పారు. ప్రతి ఒక్క తపాలా ఉద్యోగి సేవా భావంతో అన్ని వర్గాల వారికి తపాల సేవలను విస్తరించాలని ఏఎస్పీ కోరారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి సబ్ డివిజన్ ఎంవోలు డి.శ్రీనివాస్, శంకర్, బ్రాంచ్ పోస్ట్ మాస్టర్‌లు, ఏ బి పి ఎం లు తదితరులు పాల్గొన్నారు.

మైనంపల్లి రోహిత్‌ను గెలిపించాలి

మెదక్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రోహిత్ సతీమణి శివాణి

నవతెలంగాణ-మెదక్

మెదక్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డా. మైనంపల్లి రోహిత్‌కు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని రోహిత్ సతీమణి శివాణి రెడ్డి కోరారు. మంగళవారం మెదక్ పట్టణంలోని జంబికుంట, ఇందిరాపురి కాలనీ, 5, 26, 27 వార్డుల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శివాణిరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఇంటింటికి వెళ్ళి కాంగ్రెస్ పార్టీ చేయబోతున్న అభివృద్ధి పథకాలపై వివరించారు. తన భర్త డా.మైనంపల్లి రోహిత్ ప్రజలకు సేవ చేయడం కోసమే మెదక్ నియోజక వర్గాన్ని ఎంచుకున్నారన్నారు. ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండి ఏ ఆపద వచ్చినా, ఏ కష్టం వచ్చినా పిలిస్తే పలుకుతాడన్నారు. ఏ కులాన్ని, ఏ మతాన్ని తక్కువ చేయకుండా అన్ని మతాలు, కులాల వారందరితో కలిసి పోయి ఏకైక కుటుంబం మైనంపల్లిదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే ప్రారంభించే ఆరు గ్యారంటీల పథకాలను క్షుణ్ణంగా ప్రజల్లోకి తీసుకెళ్లడమే కాకుండా, కాంగ్రెస్ పార్టీ వస్తే పేద ప్రజల బ్రతుకులు మారుతాయన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గూడూరి ఆంజనేయులు, కౌన్సిలర్లు దాయర లింగం, ఆవారి శేఖర్, మాజీ కౌన్సిలర్ తిమ్మన్నగారి అనిల్ కుమార్, న్యాయవాధి జీవన్ రావ్, మాజీ కౌన్సిలర్ జ్యోతి, కీర్తి రితీష్, హరిత రావ్, సాధిక్, తాహేర్, దేవులా, లల్లూ, నాగరాజు, పోచయ్య, శేఖర్, అహ్మద్, దశరథం, అహ్మద్, భూపతి యాదవ్, మహిపాల్,



అశోక్, జాయ్ ముద్రె, కాంగ్రెస్ యువ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఉపసర్పంచ్ బీఆర్ఎస్‌లో చేరిక

నవతెలంగాణ-చేగుంట



మండలంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన బీజేపీ ఉపసర్పంచ్ చెంది అనసూయ వెంకటస్వామి, బీజేపీ సీనియర్ నాయకులు చేర్యాల మహేందర్ రెడ్డి లు మంగళవారం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బీజేపీకి రాజీనామా చేసి నాయిని రాజగోపాల్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి నాయకులను ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులమయ్యామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాసుల శ్రీనివాస్, జెడ్పీటీసీ శ్రీనివాస్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు రంగయ్య గారి రాజిరెడ్డి, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మంచికట్ల శ్రీనివాస్, ఎంపిటిసి బింగి గణేష్, పిఏసిఎస్ మాజీ చైర్మన్ నారాయణ రెడ్డి, జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు మోహన్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు యాదగిరి, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

గోపాలమిత్ర భవనంలో ప్రైవేట్ వ్యక్తుల అడ్డ



నవతెలంగాణ-వెల్దుర్తి

మండల పరిధిలో బండపోసనపల్లి గ్రామంలో ప్రభుత్వ గోపాలమిత్ర భవనంలో ప్రైవేట్ వ్యక్తులు నివాసం ఉండడం, అందులోనే హార్వెస్టర్ వెహికల్ పెట్టడం జరుగుతుందని అదే గ్రామానికి చెందిన ఉపసర్పంచి గౌరీ ఆరోపించారు. గ్రామంలో ఉన్న పశువులు, గొర్లు, మేకలకు చికిత్స నిర్వహించాల్సిన భవనంలో ప్రైవేటు వ్యక్తులు నివాసం ఉండడమేంటని ప్రశ్నిస్తే? ఎవరికైనా చెప్పుకోమంటున్నారన్నారు. ప్రభుత్వ భవనాలలో ప్రైవేట్ వ్యక్తులకు అప్పజెప్పి కిరాయి వసూలు చేస్తున్నారన్న ఆరోపణలున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పట్టించుకోవాలన్నారు.

టిప్పర్‌పై నుంచి పడి యువకుడి మృతి



నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలో టిప్పర్ ఢీకొని యువకుడు మృతి చెందిన సంఘటన సోమవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. ఈ మేరకు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వికారాబాద్ జిల్లాకు చెందిన అనంత స్వామి,నేషనల్ హైవే రోడ్డు పనులలో పని చేస్తున్నాడు. సోమవారం అర్ధరాత్రి విధులు నిర్వహిస్తుండగా టిప్పర్ వెనుక నుండి వచ్చి తగలడంతో తలకు బలమైన గాయమై అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. మృతుని సోదరుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిజాంపేట పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని పంచనామ నిర్వహించి కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం రామాయపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

నవతెలంగాణ

కాంగ్రెస్‌కు నిరసన సెగ

- భగ్గుమన్న సంజీవ సంజీవరెడ్డి వర్గం
- గ్రూప్ తగాదాలతో తలనొప్పిగా మారిన నారాయణఖేడ్



నవతెలంగాణ నారాయణఖేడ్ రూరల్

కాంగ్రెస్ రాష్ట్ర నాయకత్వం వైఖరికి నిరసనగా టీపీసీసీ ఉపాధ్యక్షులు పట్లోళ్ల సంజీవరెడ్డి వర్గం మంగళవారం నారాయణఖేడ్ రాజీవ్ చౌక్ వద్ద ఆందోళనకు దిగారు. రాష్ట్ర నాయకత్వం దిష్టిబొమ్మ దహనం చేశారు. అన్ని సర్వేలు సంజీవరెడ్డి వైపు ఉంటే అధిష్టానం ఏది పరిగణలోకి తీసుకోకుండా సీనియర్ నేత అని అనే నేపం.. బీసీ సామాజిక వర్గమని అనే మరో నినాదంతో గెలుపు వ్యక్తులకు కాకుండా సర్వేలో లేని నాయకులకు టికెట్టిచ్చారని మండిపడ్డారు. నాయకులు మూకుమ్మడిగా పదవులకు రాజీనామాలకు సిద్ధమని తెలియజేశారు. తమకు పదవుల కంటే కాంగ్రెస్ గెలుపు ముఖ్యమని తెలిపారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోజిరెడ్డి.మాజీ జెడ్పిటిసి రవి. మన్నె కృష్ణ ఎంపిటిసి కాశయ్య సర్పంచ్ ఎన్ ఎస్ యు ఐ అసెంబ్లీ అధ్యక్షుడు దిలీప్ రెడ్డి. జిల్లా యూత్ కాంగ్రెస్ ఎన్ ఎస్ వి ఐ ఉపాధ్యక్షులు రాజు శంకరమ్మ. పల్లవి పరశురాం రాథోడ్ సర్పంచ్. శ్రీనివాస్ రెడ్డి. అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీకాంత్ సుదర్శన్ ఎంపీటీసీ నగేష్ పాల్గొన్నారు.

టీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరికలు



నవతెలంగాణ-కొండాపూర్

ఎమ్మెల్యే జగ్గారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం బీఆర్ఎస్, బీజేపీలను వీడి కాంగ్రెస్‌లో పలువురు చేరారు. మండలంలోని మాచేపల్లి, గోటిల్‌గుట్ట, దొబ్బకుంట, సైదాపూర్ తండాలలో 200 మంది బీఆర్ఎస్ వార్డు మెంబర్లు, నాయకులు ఎమ్మెల్యే జగ్గారెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు కిషన్ నాయక్, భాస్కర్ రెడ్డి, నర్సింహా రెడ్డి, ఎంపీపీ మనోజ్ రెడ్డి, శంకర్ నాయక్, దేవల నాయక్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సతీష్‌కుమార్‌కు హ్యాట్రిక్ ఇద్దాం



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

సుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్ కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు వెంకట్రామిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని రంగారామయ్యపల్లి గ్రామంలో సర్పంచ్ వంగ విజయలక్ష్మి, ఎంపీపీ మానస, మార్కెట్ చైర్మన్ రజినితో కలిసి ఇంటింటి ప్రచారం చేపట్టారు. సతీష్ హయాంలోనే నియోజకవర్గ అభివృద్ధి జరిగిందని, కారు గుర్తుకు ఓటు వేసి సతీష్ కుమార్ హ్యాట్రిక్ ఇద్దామని ప్రజలను కోరారు. ప్రభుత్వ ఇస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల వివరించారు.

నాయి బ్రాహ్మణులను ప్రభుత్వం ఆదుకోవాలి



నవతెలంగాణ-మిరుదొడ్డి

నాయి బ్రాహ్మణ కుటుంబాలను ప్రభుత్వం ఆదుకొని ఆదుకోవాలని నాయి బ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షులు పయ్యావుల యాదగిరి అన్నారు. మంగళవారం మండలంలోని మల్లుపల్లి గ్రామంలో నూతన గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. మల్లుపల్లిలో నూతన గ్రామ నాయిబ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులుగా మంగలి శివశంకర్, ఉపాధ్యక్షులుగా యాదగిరి, ప్రధాన కార్యదర్శిగా మంగలి నరేష్, గౌరవ సలహాదారులుగా ఆంజనేయులు, కోశాధికారిగా శివకుమార్ సలహాదారులుగా మహేష్ స్వామి అనిల్, మండలం కమిటీ సభ్యులు హాజరైనారు..

రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే

- దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చెరుకు శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-తొగుట

దుబ్బాక నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలని దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చెరుకు శ్రీనివాస్ రెడ్డి కార్యకర్తలకు సూచించారు. మంగళవారం మండల కేంద్రం తొగుట గ్రామ సర్పంచ్ పాగల కొండల్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పబ్బతి మల్లా రెడ్డి, దశమంత్ రెడ్డి, పబ్బతి దయా కర్ రెడ్డి, ముచ్చర్ల మల్లేశం, గోవర్ధనగిరి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ వార్డు సభ్యులు ఉప్పరి లింగం, ఎల్లారెడ్డి పేట గ్రామానికి చెందిన యూత్ సభ్యులు మన్నే లక్ష్మణ్, నర్మెట ప్రశాంత్, నాంపల్లి శేఖర్, అల్లమెల్లి నాగరాజు, కొత్త హరీష్ దుబ్బాక కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చెరుకు శ్రీనివాస్ రెడ్డి సమ క్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొగుట మండలంలో దుబ్బాక నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గాంధారి లతా నరేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి, మాజీ ఎంపీపీ గంట రేణుక రవీందర్, ఎల్లారెడ్డిపేట మాజీ సర్పంచ్ బుర్ర అనిత నర్సింలు గౌడ్, తుక్కాపూర్ మాజీ సర్పంచ్ చెరుకు విజయ్ రెడ్డి, తొగుట మాజీ సర్పంచ్ కొంగరి నర్సింలు, జిల్లా నాయకులు ఎన్న భూపాల్ రెడ్డి పాల్గొన్నారు.

అహంకారానికి ఆత్మగౌరవానికి మధ్య పోరు

- కాట శ్రీనన్న సలహాలతో ముందడుగు వేస్తా
- నీలం మధుకు అపూర్వ స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు



నవతెలంగాణ-పటాన్ చెరు

ఈ ఎన్నికలు అహంకారానికి, ఆత్మగౌరవానికి మధ్య జరుగుతున్న పోరులో అందరం కలిసి నడుస్తూ కాంగ్రెస్ పార్టీని గెలిపిద్దామని పటాన్‌చెరు నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ పిలుపునిచ్చారు. తనకు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించినందుకు మంగళవారం గణేష్‌గడ్డలోని సిద్ధి గణపతి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శంషాబాద్ ఎయిర్పోర్ట్ నుంచి ఔటర్ రింగ్ రోడ్డు మీదుగా భారీ ర్యాలీతో ముత్తంగి చేరుకున్నారు. ఢిల్లీ నుంచి పటాన్‌చెరుకు చేరుకున్న నీలం మధు ముదిరాజ్‌కు కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు అపూర్వ స్వాగతం పలికారు. అక్కడి నుంచి ఓపెన్ టాప్‌కార్‌లో ప్రజలకు అభివాదం చేస్తూ భారీ ర్యాలీగా రుద్రారంలోని గణేష్ గడ్డ దేవాలయానికి చేరుకున్నారు. గణేష్‌గడ్డ సిద్ధి గణపతిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ప్రచార రథాలకు పూజలు నిర్వహించి జెండా ఊపి ప్రచార రథలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల నుంచి తనకు వస్తున్న ఆదరణ, క్షేత్ర స్థాయిలో సర్వే రిపోర్ట్ లను చూసి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తనను గుర్తించి పటాన్ చెరు ఎమ్మెల్యే అభ్యర్థిగా ఖరారు చేసిందన్నారు. 60 లక్షల ముదిరాజ్‌లను ముఖ్యమంత్రి కేసీఆర్ విస్మరిస్తే రాష్ట్రంలోని సబ్బండ వర్గాల ప్రజలంతా తన పక్షాన నిలబడి పోరాటం చేశారన్నారు. వారందరి పోరాటం ఫలితంగా కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ ప్రజల ఆకాంక్షలను పరిగణలోకి తీసుకొని తనను కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రకటించారని తెలిపారు. సోనియా గాంధీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ సలహాలతో ఎన్నికల సంగ్రామంలో ముందుకు వెళ్తానని తెలిపారు. నియోజకవర్గంలోని కాంగ్రెస్ పెద్దలను, నాయకులను కలిసి అందరి సలహాలు సూచనలతో ముందుకు వెళ్తానని వెల్లడించారు.

కుటుంబ పాలనకు చరమగీతం పాడండి

- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్

కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల కుటుంబ పాలనకు చరమ గీతం పాడాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. మంగళవారం గజ్వేల్ బీజేపీ అభ్యర్థి మాజీ మంత్రి హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ గజ్వేల్‌లో నామినేషన్ కార్యక్రమానికి హాజరై ఆయన మాట్లాడుతూ 2014 ముందు కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలించి దేశాన్ని రాష్ట్రాన్ని కుటుంబ పాలన చేసి నాశనం చేసిందన్నారు. కాంగ్రెస్‌పార్టీ దేశాన్ని అధోగతి చేసిందన్నారు. 2014 లో అధికారంలో వచ్చిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబ పాలనతో పేదలను అష్టకష్టాల పాలు చేస్తున్నారన్నారు. గజ్వేల్‌లో బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ గెలుపొందడం ఖాయమన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌పై పూర్తిగా వ్యతిరేకత ఉందని నామినేషన్‌లో వచ్చిన ప్రజల ద్వారా తెలుస్తుందని, తెలంగాణ రాష్ట్రంలో 10 సంవత్సరాలుగా కేసీఆర్ కుటుంబ పాలన సాగిస్తున్నారన్నారు. మోడీ నాయకత్వంలో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తుందని బీసీ అభ్యర్థిని ముఖ్య మంత్రి చేస్తామన్నారు. డిసెంబర్ మొదటి వారంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ బీజేపీ అభ్యర్థి ఈటెల రాజేందర్, గజ్వేల్ మాజీ మున్సిపల్ చైర్మన్ గాడి పల్లి భాస్కర్, గజ్వేల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ టేకులపల్లి రామ్ రెడ్డి, బిజెపి నాయకులు నందన్ గౌడ్, కప్పర ప్రసాద్ రావు, మనోహర్ యాదవ్, బండారు మహేష్, సురేష్, పేర్ల శ్రీనివాస్, ఎల్లురామిరెడ్డి, ఉప్పల మధు, సుభాష్ చంద్రబోస్, రామచంద్ర చారి, వెంకట గౌడ్, అనూఫ్, అశోక్ గౌడ్, వెంకట్ రెడ్డి, రామచంద్ర రెడ్డి, రాజిరెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అందరికి సంక్షేమ ఫలాలు

- గాగీల్లపూర్ గ్రామంలో కవ్వంపల్లి ఎన్నికల ప్రచారం



నవతెలంగాణ-బెజ్జంకి : కాంగ్రెస్ ప్రభుత్వంతోనే రాష్ట్ర ప్రజలందరికి సమానత్వంతో సంక్షేమ పథకాల ఫలాలందుతాయని కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మానకొండూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని గాగీల్లపూర్ గ్రామంలో సత్యనారాయణకు కాంగ్రెస్ నాయకులు డప్పుచప్పుల్లతో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ బీఆర్ఎస్ సంక్షేమ పథకాలను నాయకులు బడుగుబలహీన వర్గాల ప్రజలకు అందించకుండా తమకనుగుణంగా ఉండేవారికి అనుచరలకు అందించుకున్నారన్నారు. అనంతరం పలువురు గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీలో చేరగా పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఒగ్గు దామోదర్, రత్నాకర్ రెడ్డి, జనాగం శంకర్, మంకాల ప్రవీన్, మాజీ సర్పంచులు చెప్యాల శ్రీనివాస్, రావుల నర్సయ్య,మాజీ ఏఎంసీ చైర్మన్ అక్కరవేణి పోచయ్య, మాజీ ఎంపీటీసీ మామిడాల జయరాం, నాయకులు మానాల రవి, దోనే వెంకటేశ్వర్ రావు, జెల్లా ప్రభాకర్, ఇస్కిల్ల ఐలయ్య పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్‌ను గెలిపిస్తే మరింత అభివృద్ధి

- మాజీ ఎమ్మెల్సీ పాతూరి సుధాకర్ రెడ్డి



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

గజ్వేల్ నియోజకవర్గం నుంచి సీఎం కేసీఆర్ మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపిస్తే మరింత అభివృద్ధి సాధిస్తామని మాజీ ఎమ్మెల్సీ పాతూరి సుధాకర్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ ఎన్.సి రాజమౌళి, మూడవ వార్డు కౌన్సిలర్ మార్కంటి వరలక్ష్మి కనకయ్య ముదిరాజ్ అన్నారు. మంగళవారం వార్డులలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదేళ్లలో సీఎం కేసీఆర్ అభివృద్ధిలో గజ్వేల్‌ని రాష్ట్రానికి ఆదర్శంగా ఉంచాలన్నారు. మూడోసారి ఎమ్మెల్యే సీఎంగా గెలిపించి మరింత అభివృద్ధి సాధనకు ప్రజల సహకరించాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు వాటి అమలు తీరును గుర్తుచేశారు. ఎవరు ఎన్ని ప్రయత్నాలు చేసినా అభివృద్ధికి ఓటు వేయాలన్నారు. సీఎం కేసీఆర్ మరోసారి తెలంగాణ ప్రజల కోసం పనిచేసే విధంగా చూసుకోవాలన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి లక్ష మెజారిటీతో సీఎం కేసీఆర్‌ను గెలిపించాలన్నారు. గజ్వేల్ నియోజకవర్గం అభివృద్ధిలో 50 ఏళ్ల ముందుకు తీసుకు వెళ్లిన ఘనత సీఎం కేసీఆర్ కు దక్కుతుందన్నారు. బీఆర్ఎస్ నాయకులు కదుల్ల ఎల్లేషం, శ్రీరామ్ మల్లేశం, కుర్ర సాయి రెడ్డి, మామిడి నరేష్, మర్రి స్వామి, కరుణాకర్ రెడ్డి, ఏల్ల మల్లేశం, ఎల్ల శ్రీనివాస్, విటల్, కుమార్, పోచయ్య, రాజు పాల్గొన్నారు.

రాక్షస పాలన అంతం కావాలి

- గజ్వేల్ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్



నవతెలంగాణ-గజ్వేల్

తెలంగాణ రాష్ట్రంలో డిసెంబర్ 3వ తేదిన రాక్షస పాలన అంతం కావాలని గజ్వేల్ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. మంగళవారం గజ్వేల్ అసెంబ్లీ స్థానానికి బీజేపీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. అంతకుముందు స్థానిక కోట మైసమ్మ రోడ్డు నుంచి ఇందిరా పార్క్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఇందిరాపార్క్ చౌరస్తాలో ఆయన మాటాడుతూ గత తొమ్మిది సంవత్సరాలుగా రాష్ట్రంలో రాక్షస పాలన సాగిస్తున్న కేసీఆర్ పాలనను గజ్వేల్‌లో అంతం చేయాలన్నారు. కేసీఆర్ పతనాన్ని గజ్వేల్ నుంచే ప్రారంభించాలన్నారు. నియోజకవర్గ ప్రజల దీవెనలు ఈ స్థాయిలో ఉంటాయని తను ఊహించుకోలేదన్నారు. భూములు కోల్పోయిన వారికి ఇల్లు కోల్పోయిన వారికి బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే న్యాయం చేస్తామన్నారు. గజ్వేల్ ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానని ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక్కసారి కూడా గజ్వేల్‌కి రాలేదన్నారు. వ్యవసాయ క్షేత్రానికి వచ్చి పోతున్న ముఖ్యమంత్రికి గజ్వేల్ ప్రజల సమస్యలు పట్టలేదన్నారు. కాళేశ్వరం 1,80,000 కోట్లు పెట్టి కట్టిన ప్రాజెక్టు బీటలు వారిందన్నారు. వేల కోట్లు తెచ్చి గజ్వేల్‌లో ఓట్లు కొనుగోలు చేయాలని చూస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, ఈటల రాజేందర్ సతీమణి జమున, గజ్వేల్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడి పల్లి భాస్కర్, సిద్దిపేట జిల్లా బిజెపి అధ్యక్షులు దూది శ్రీకాంత్ రెడ్డి, బిజెపి నియోజకవర్గ ప్రచార సారథి కప్పర రాంప్రసాదరావు, మాజీ జెడ్పిటిసి సింగం సత్తయ్య, సురేష్ గౌడ్, నాయకులు జస్వంత్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ టేకులపల్లి రామ్ రెడ్డి, బిజెపి నాయకులు నందన్ గౌడ్, బండారు మహేష్, మనోహర్ యాదవ్, సురేష్, పేర్ల శ్రీనివాస్, రాములు, ఉప్పల మధు, టేకులపల్లి రామ్ రెడ్డి, చంద్ర బోస్, రామచంద్ర చారి, అనూఫ్, అశోక్ గౌడ్, వెంకట్ రెడ్డి, రామచంద్ర రెడ్డి, రాజిరెడ్డి పాల్గొన్నారు.

కొనసాగుతున్న నామినేషన్ల పర్వం













నవతెలంగాణ-మెదక్: సీఎం కేసీఆర్ ఆశీస్సులు, ప్రజల ప్రోద్భలంతో నామినేషన్ వేయడం జరిగిందని మెదక్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి బీఆర్ఎస్ అభ్యర్థి స్వగ్రామమైన కోనాపూర్ పోచమ్మ అలయంలో, ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఏడుపాయల వనదుర్గ అమ్మవారి ఆలయం, చర్చి, దర్గలలో సర్వమత ప్రార్ధనలు చేసిన అనంతరం మెదక్ రిటర్నింగ్ కార్యాలయంలో రెండు సెట్ల నామినేషన్లను దాఖలు చేశారు. మొదటి సెట్ ను ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి, మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్ లతో కలిసి దాఖలు చేశారు. పద్మాదేవేందర్ రెడ్డి తరపున మరో నామినేషన్ సెట్ ను మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ బిఆర్ఎస్ నాయకులతో కలిసి మెదక్ రిటర్నింగ్ అధికారికి అందజేశారు. ఈ సందర్భంగా పద్మ మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమ సమయంలో మెదక్ నియోజకవర్గం ప్రజలు తనకు చేదోడు వాదోడుగా నిలిచి ముందు ఉన్నారన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత కెసిఆర్ ఆశీస్సులతో నియోజకవర్గాన్ని పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ముందు ఉంచినట్లు తెలిపారు. మెదక్ ప్రజల కోరిక మేరకు సీఎం ఆశీస్సులతో జిల్లా హెడ్ క్వార్టర్ అయ్యిందన్నారు. వ్యవసాయ రంగాన్ని ముందుకు తీసుకెళ్లాలనే ఉద్దేశంతో సాగునీటి కోసం ఎంఎన్ కెనాల్, ఎఫ్ఎన్ కెనాల్ కు లైనింగ్ చేసి పంట పొలాలకు సాగునీరు అందించామన్నారు. మిషన్ కాకతీయ ద్వారా చెరువులను పునరుద్ధరుంచడం జరిగిందన్నారు. ఎన్నో ఏండ్ల నుంచి కలగానే మిగిలిపోతాయని అనుకున్న మెదక్ కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయం, రైల్వే, మెడికల్ కాలేజీని ఏడు సంవత్సరాలలో తీసుకొచ్చామన్నారు. నియోజకవర్గంలో ఎక్కడికి వెళ్లినా ఆడబిడ్డలాగా ఆశీర్వదిస్తూ ప్రజల నుంచి మంచి స్పందన ఉందన్నారు. మెదక్ నియోజకవర్గాన్ని ప్రజల ఆశీస్సులతో మరింత ముందుకు తీసుకెళ్లే విధంగా కృషి చేస్తానని పేర్కొన్నారు.

నవతెలంగాణ-దుబ్బాక: తెలంగాణ రాష్ట్ర శాసనసభ సాధారణ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో భాగంగా మంగళవారం దుబ్బాక అసెంబ్లీ స్థానానికి 4 నామినేషన్లు దాఖలైనట్లు దుబ్బాక ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) గరిమ అగ్రవాల్ తెలిపారు. పోతారం గ్రామం బహుజన సమాజ్ పార్టీ నుంచి సలకం మల్లయ్య, దౌల్తాబాద్ గ్రామం యుగ తులసి పార్టీ నుంచి ఆది వేణుగోపాల్, బొప్పాపూర్ గ్రామం భారతీయ జనతా పార్టీ నుంచి మాధవనేని రఘునందన్ రావు, నార్సింగి గ్రామం ప్రజాఏక్తా పార్టీ నుంచి దుత్తల నరేష్ నామ పత్రాలను సమర్పించినట్లు తెలిపారు.

నవతెలంగాణ-జహీరాబాద్: జహీరాబాద్ రిటర్నింగ్ కార్యాలయంలో మంగళవారం పది రూపాయల నాణేలతో నామినేషన్ వేయడానికి బహుజన ముక్తి పార్టీ అభ్యర్థి బేగరి చంద్రకాంత్ వచ్చారు. 10 రూపాయల నాణేలను రిటర్నింగ్ అధికారి అనుమతించకపోవడంతో కరెన్సీ నోట్లు అందజేసి నామినేషన్ వేశారు. జహీరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి నాలుగు నామినేషన్లు దాఖలు చేశారు. బీజేపీ నుంచి రామ్ చందర్ రాజ నర్సింహ, స్వతంత్ర అభ్యర్థిగా బి రాములు, బహుజన ముక్తి పార్టీ అభ్యర్థిగా బెగరి చంద్రకాంత్, ధర్మ సమాజ్ పార్టీ నుంచి మ్యాతరి మహేందర్ నామినేషన్లు దాఖలు చేశారని రిటర్నింగ్ అధికారి వెంకారెడ్డి తెలిపారు.


నవతెలంగాణ-సిద్దిపేట: సిద్దిపేట అసెంబ్లీ నియోజకవర్గంలో మంగళవారం ముగ్గురు అభ్యర్థులు నామినేషన్లను దాఖలు చేసినట్లు రిటర్నింగ్ అధికారి రమేష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వతంత్ర అభ్యర్థులుగా ధర్మాజీపేట ప్రతాప్ రెడ్డి, జక్కుల సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ నుండి పూజల హరికృష్ణ నామినేషన్ వేసినట్లు తెలిపారు. పైసా రామకృష్ణ, పిల్లి సాయికుమార్‌లు మరోసారి స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్లు వేసినట్లు తెలిపారు.

నవతెలంగాణ-పటాన్ చెరు: పటాన్‌చెరు నియోజకవర్గం అసెంబ్లీ స్థానానికి నాలుగో రోజు మంగళవారం ఐదు నామినేషన్లు దాఖలు అయ్యాయి. మన్నే రాములు స్వతంత్ర, నీలం మధు కాంగ్రెస్, టీ నందీశ్వర్ గౌడ్ బిజెపి, అన్నే ల లక్ష్మణ్ ధర్మసమాజ్ పార్టీ, మొహినుద్దీన్ స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్లు దాఖలు చేశారు. పటాన్ చెరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నీలం మధు ముదిరాజ్ నామినేషన్ పటాన్ చెరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నీలం మధు ముదిరాజ్ మంగళవారం తొలి నామినేషన్ వేశారు. నీలం మధు తరపున ఆయన సతీమణి నీలం కవిత ముదిరాజ్ నామినేషన్ పత్రాలను అధికారులకు సమర్పించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసుకున్న నీలం మధు ముదిరాజ్ రుద్రారం గణేష్ గడ్డలోని సిద్ధి గణపతి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితుల ముహూర్తం ప్రకారం మంగళవారం మంచి రోజు కావడంతో ఆలయ ప్రాంగణంలోనే నామినేషన్ పత్రాలపై సంతకం చేసి తన సతీమణి నీలం కవిత ముదిరాజ్ ద్వారా నామినేషన్ దాఖలు చేయించారు.

నవతెలంగాణ-నర్సాపూర్: నర్సాపూర్ అసెంబ్లీ స్థానానికి మంగళవారం రోజు రెండు నామినేషన్ దాఖలు అయ్యాయని డీఏఓ సదానందం తెలిపారు. నర్సాపూర్ అసెంబ్లీ స్థానానికి నర్సాపూర్ పట్టణానికి చెందిన చిక్కులపల్లి నవీన్ కుమార్ స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయగా . నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి తరఫున ఆయన తల్లి ప్రేమలమ్మ నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్లు దాఖలు చేసే చివరి సమయం వరకు వేచి చూసిన ఒక్క నామినేషన్లు కూడా దాఖలు కాలేవు ఈ రెండు మాత్రమే నామినేషన్లు దాఖలు అయ్యాయి అని ఆయన తెలిపారు .ఈ నామినేషన్ల దాఖలు చేసే గడువు ఈనెల 10 తారీకు వరకు ఉంటుందని డిఏఓ సదానందం తెలిపారు.

మీకు తెలుసా !

స్పీకర్‌గా రామచంద్రారెడ్డి



నవతెలంగాణ- సంగారెడ్డి

కొండాపూర్ మండలం మారేపల్లి గ్రామానికి చెందిన పి.రామచంద్రారెడ్డి ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్‌గా పని చేశారు. ఆయన 3 డిసెంబర్ 1929లో మారేపల్లిలో జన్మించారు. సంగారెడ్డి నియోజకవర్గం ఎమ్మెల్యేగా ఐదుసార్లు విజయం సాధించారు. 1962, 1972, 1983, 1985, 1989లో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ముఖ్యమంత్రి నేదు రుమల్లి జనార్దన్‌రెడ్డి మంత్రి వర్గంలో తేదీ: 22.12.1990 నుండి తేదీ: 08.10.1992 వరకు భారీ పరిశ్రమల మంత్రిగా పని చేశారు. 2018 ఏప్రిల్ 28న మరణించారు.

నిధుల అవకతవకలపై లోకాయుక్త సీరియస్



నవతెలంగాణ-సిద్దిపేట

కోమరవెల్లి మండలం కిష్టంపేట గ్రామ పంచాయితీలో నిధుల గోలమాల్‌పై లోకాయుక్త సీరియస్ అయ్యిందని సీసీఆర్ సంస్థ జిల్లా బాద్యులు గుండ్ల శివ చంద్రం, స్టేట్ మీడియా కో ఆర్డినటర్ సాజిద్ తెలిపారు. మంగళవారం సిద్దిపేట ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసినా విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కౌన్సిల్ ఫర్ సిటిజెన్ రైట్స్ సంస్థ సభ్యులు సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గత సంవత్సరం ఆర్‌టీఐ చట్టం ద్వారా గ్రామ పంచాయితీ రికార్డుల తనిఖీలు నిర్వహించామని, నిధుల అవకతవకలపై జిల్లా పంచాయితీ అధికారి, లోకాయుక్తకు ఫిర్యాదు చేశామన్నారు. ఈ విషయంపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో తెలుపాలని జిల్లా పంచాయితీ అధికారికికి లోకాయుక్త నోటీసులు జారి చేయడంతో ఎంక్వైరీ ప్రారంభించారన్నారు. నిబంధనలకు విరుద్ధంగా పంచాయతీ సెక్రటరీ వద్ద ఉన్న 87,504 రూపాయలను రికవరీ చేశారని జిల్లా అధికారి లోకాయుక్తకు తెలిపారనీ, అలాగే 46,17,121 రూపాయల నిధుల వినియోగంపై గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్‌లకు రెండు సార్లు నోటీసులు జారీ చేశారని జిల్లా అధికారి లోకాయుక్తకు తెలిపారన్నారు. వారు స్పందించపోతే వారిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. ఈ సమావేశంలో సంస్థ సభ్యులు రాజు, ఇలియసుద్దీన్, శ్రీనివాస్ రెడ్డి, రాజయ్య , ఫారూఖ్ పాల్గొన్నారు.

దళితుల సీఎం సీటుపై కూర్చున్న కేసీఆర్

- తెలంగాణ సంపదను దోచుకుంటున్న కేసీఆర్
- జనగామ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొమ్మూరి ప్రతాపరెడ్డి



నవతెలంగాణ-మద్దూరు

తెలంగాణ రాష్ట్రం ఏర్పడగానే దళితులను సీఎం చేస్తానని చెప్పిన కేసీఆర్ దళితుల సీఎం సీటుపై కూర్చొని దళితులను మోసం చేశారని జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొమ్మూరి ప్రతాపరెడ్డి అన్నారు. మంగళవారం మద్దూరు మండలంలోని నర్సాయపల్లి, గాగిల్లాపూర్, రేబర్తి, వంగపల్లి, ఉప్పరోనిగడ్డ, గ్రామాలలో కొమ్మూరి ప్రతాపరెడ్డి సతీమణి కొమ్మూరి అరుణ, కుమారుడు కొమ్మూరి రాకేష్ రెడ్డి, మద్దూరు జడ్పిటిసి గిరి కొండల్ రెడ్డిలతో కలిసి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు తెలంగాణ రాష్ట్రం మొదటి ముఖ్యమంత్రి దళితుడేనని చెప్పి, రాష్ట్రం ఏర్పాటు కాగానే తానే సీఎం కుర్చీపై కూర్చొని దళితులను మోసం చేశారన్నారు. 2004లో తాను చేర్యాల ఎమ్మెల్యేగా గెలిచి ఈ ప్రాంత ప్రజల కోసం 1000 కోట్లతో తపాస్ పల్లి రిజర్వాయర్‌ను నిర్మించినట్లు ఆయన తెలిపారు .తను పుట్టిన ఊరుని ఎప్పుడు మరువనని రాజకీయంగా ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నానని తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడతానని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బండి శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ కిసాన్ కోఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్, బెక్కల్ సర్పంచ్ కూకట్ల బాలరాజు యాదవ్, ఎంపీటీసీలు ఇర్రి రాజేశ్వర్ రెడ్డి,రేబర్తి పిఏసిఎస్ మాజీ చైర్మన్ కామిడీ రమేష్ రెడ్డి, చెట్కూరి కమలాకర్ యాదవ్, మండల కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జ్ ఇట్టబోయిన కనక చంద్రం, మాజీ సర్పంచులు కామిడీ జీవన్ రెడ్డి, మేక మల్లేశం, సందిటి లక్ష్మి, బొమ్మగాని శివయ్య గౌడ్ పాల్గొన్నారు

గజ్వేల్‌లో ఈటెలకు ఓటమి తప్పదు

- రాష్ట్ర ఎంపీటీసీల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్



నవతెలంగాణ-కొండపాక

గజ్వేల్ నియోజకవర్గంలో ఈటెల రాజేందర్‌కు ఓటమి తప్పదని ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్ అన్నారు. కుకునూరుపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మతతత్వ బీజేపీ పార్టీని ఎవరు నమ్మరని, గజ్వేల్‌కి వచ్చిన బీజేపీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి ఈటల రాజేందర్ మాట్లాడుతున్నటువంటి మాటలు ఓట్ల రాజకీయం తప్ప ప్రజల సంక్షేమం కోసం చిత్తశుద్ధి లేని మాటలు అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం రాజీనామా చేయమంటే పారిపోయిన కిషన్ రెడ్డి ఈరోజు ఆయన మాట్లాడుతున్న మాటలు విడ్డూరంగా ఉన్నాయన్నారు. సర్పంచులు కోల శ్రీనివాస్ కర్రోల్ల కనకయ్య కిరణ్ కుమార్ చారి బచ్చలి మహిపాల్ రెడ్డబోయిన కనకయ్య తాడెం దశరథం ఎంపీటీసీ బూరమైన భూములు గౌడ్, పావని, కనకరాజు, కల్పనా, స్వామి, ఉప సర్పంచ్ నాగరాజు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ రుణం తీర్చుకుందాం



నవతెలంగాణ-మర్కుక్

దేశంలోని ఆదర్శ గ్రామంగా ఎర్రవల్లి మార్చిన సీఎం కేసీఆర్ రుణం తీర్చుకునే సమయం వచ్చిందని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి, ఎంపీపీ పాండుగౌడ్, జెడ్పిటిసి మంగమ్మ రామచంద్రం, వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డిలు తెలిపారు. మంగళవారం మండలంలోని ఎర్రవల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా కేసీఆర్‌కి మద్దతుగా గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికార దాహం కోసం కాంగ్రెస్, బీజేపీలు గ్రామాల్లో కొత్త బిచ్చగాళ్ల మాదిరిగా తిరుగుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ బీసీ సెల్ అధ్యక్షులు మ్యాకల కనకయ్య, మండల సీనియర్ నాయకులు హరిపంతులు, గ్రామసర్పంచ్ భాగ్యాభిక్షపతి, ఎంపిటిసి ధనలక్ష్మి కృష్ణ, జగదేపూర్ పీఏసీఎస్ వైస్ చైర్మన్ కమ్మరి బాలరాజు, మండల యూత్ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు వెంకటరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు చాడ కరుణాకర్ రెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గీస్ మల్లేశం, బీఆర్ఎస్ నాయకులు వెంకట్ రెడ్డి, పరశురాం, సుధాకర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి తదితరులున్నారు.

కాంగ్రెస్ గెలుపు ఖాయం



నవతెలంగాణ-నంగునూరు

ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయమని నంగునూరు మండల వైఎస్సార్ టీపీ కన్వీనర్ ఎం.డీ ఇమ్రాన్ తెలిపారు. ఆందోల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మాజీ ఉప ముఖ్యమంత్రి సి.దామోదర రాజనర్సింహ్మను ఇమ్రాన్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిష్టానం నిర్ణయం మేరకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయడానికి ప్రయత్నం చేస్తున్నామన్నారు. జోగిపేట, ఆందోల్‌లో ప్రచారం నిర్వహించామని పేర్కొన్నారు. ఈ సారి ఖచ్చితంగా దామోదర్ విజయం సాధించడం ఖాయమని తెలిపారు.

దుబ్బాకలో కొత్త ప్రభాకర్‌రెడ్డిదే గెలుపు



నవతెలంగాణ-దుబ్బాక

ఈనెల 30న జరిగే ఎన్నికల్లో దుబ్బాకలో ఎగిరేది గులాబీ జెండాయేనని, మెదక్ ఎంపీ, బీఆర్ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి గెలుపు ఖాయమని బీఆర్ఎస్ జిల్లా సీనియర్ నాయకులు బండి రాజు అన్నారు. మంగళవారం దుబ్బాక పట్టణ కేంద్రంలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరులతో పమావేశంలో ఆయన మాట్లాడుతూ కొత్త ప్రభాకర్ రెడ్డి తోనే దుబ్బాక అభివృద్ధి సాధ్యమన్నారు. రఘునందన్ రావు అబద్ధపు హామీలతో గెలిచి దుబ్బాక ప్రజలను మోసం చేశారన్నారు. రఘునందన్ రావు గెలిచిన మూడేళ్లలో దుబ్బాక కు ఒక్క రూపాయి తెచ్చిన దాఖలాల్లేవన్నారు. పనిచేసే సత్తా ఉన్న కొత్త ప్రభాకర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.

చెరుకు శ్రీనివాస్‌రెడ్డి గెలుపు ఖాయం



నవతెలంగాణ-దుబ్బాక/ దుబ్బాక రూరల్: కాంగ్రెస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి చెరుకు శ్రీనివాస్ రెడ్డి గెలుపు ఖాయమైందని, వచ్చే ఎన్నికల్లో దుబ్బాకలో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ అన్నారు. మంగళవారం దుబ్బాక లోని కాంగ్రెస్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. పదేళ్లుగా ఎంపీగా ఉన్న కొత్త ప్రభాకర్ రెడ్డి, మూడేళ్లుగా ఎమ్మెల్యేగా ఉన్న రఘునందన్ రావు దుబ్బాక అభివృద్ధికి కృషి చేసిందేమీ లేదన్నారు. కాంగ్రెస్ హయాంలో దివంగత మంత్రి చెరుకు ముత్యంరెడ్డి చేసిన అభివృద్ధి పనులే నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో దర్శనమిస్తున్నాయన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ అక్బర్ పేట భూంపల్లి మండలాధ్యక్షులు అక్కపల్లి బాల్ నర్సాగౌడ్, ఉపాధ్యక్షులు గజబింకార్ అశోక్, జనరల్ సెక్రటరీలు యాదవ రెడ్డి, చాట్లపల్లి బాల గౌడ్, సీనియర్ నాయకులు అన్నబోయిన బాలనర్సు పాల్గొన్నారు.

అభివృద్ధి చేసే బీఆర్ఎస్‌కే మద్దతు



నవతెలంగాణ-కోహెడ

హుస్నాబాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసే బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్‌కే తమ మద్దతు ఉంటుందని ఫ్యాక్స్ ఛైర్మన్ పెర్యాల దేవేందర్‌రావు ఆధ్వర్యంలో కోహెడ నాయిబ్రాహ్మణ సంఘం నాయకులు తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని నాయిబ్రాహ్మణ ముఖ్య నాయకుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాయిబ్రాహ్మణులకు విద్యుత్ ఛార్జీలను మినహాయింపునిచ్చి ప్రభుత్వం తమకు అండగా నిలిచిందన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేసి ప్రజల మన్ననలు పొందిన ఎమ్మెల్యే సతీష్‌కుమార్‌కే తమ సంపూర్ణ మద్దతునిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రావణపల్లి కనకయ్య, శ్రావణపల్లి శ్రీనివాస్, తూముల శ్రీధర్, శ్రావణపల్లి శేఖర్, గడ్డం మహేష్, రాజేష్, కనకయ్య, విశ్వనాథ్, రవి, లచ్చయ్య, తిరుపతి, రమేష్, వెంకన్న, రాజేష్, వెంకటేష్, సాగర్, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లోకి పలువురి చేరికలు



నవ తెలంగాణ-దుబ్బాక

కాంగ్రెస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి చెరుకు శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో పలువురు బీఆర్ఎస్‌కు చెందిన ప్రజాప్రతినిధులు కాంగ్రెస్‌లో చేరారు. తొగుట సర్పంచ్ పాగల కొండల్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పబ్బతి మల్లారెడ్డి, ఉప్పరి లింగం తొగుట మండలం ఎల్లారెడ్డిపేటకు చెందిన నర్మెట ప్రశాంత్, అల్లమెల్లి నాగరాజు, కొత్త హరీష్, మన్నె లక్ష్మణ్ నాంపల్లి శేఖర్‌లకు మంగళవారం దుబ్బాకలోని కాంగ్రెస్ క్యాంపు కార్యాలయంలో శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా కండువాలు కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్, బీజేపీ మాయమాటలను ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. దుబ్బాకలో ఎగిరేది కాంగ్రెస్ జెండా అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ తొగుట మండలాధ్యక్షుడు అక్కం స్వామి, ఎంపీపీ గాంధారి లత నరేందర్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

ఇంటింటికి కేసీఆర్ సంక్షేమ పథకాలు



నవ తెలంగాణ-మిరుదొడ్డి

దేశంలో ఎక్కడా కూడా లేని సంక్షేమ పథకాలు రాష్ట్రంలో అమలు చేస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పంజాల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బీఆర్ఎస్ అక్బర్ పేట, భూంపల్లి మండల అధ్యక్షుడు జీడిపల్లి రవి, పిఎసిఎస్ చైర్మన్ కైలాస్, కృష్ణ, శ్రీరాములుతో కలిసి ఆయన మంగళవారం అక్బర్‌పేట భూంపల్లి మండలంలోని రుద్రారం, కాజీపూర్ గ్రామంలో బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుబ్బాకలో బీఆర్ఎస్ గెలుపు ఖాయమైందన్నారు. రఘునందన్ రావు గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రవి, కిషన్, శ్రీనివాస్ గౌడ్ దయాకర్ రెడ్డి, మల్లారెడ్డి, సర్పంచులు మధు, దుబ్బరాజం నాగరాజు చిరంజీవి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎంఎస్ఎఫ్ విద్యార్థి ఫెడరేషన్ సమావేశం



నవ తెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ నియోజకర్గ కేంద్రంలోని స్థానిక డిగ్రీ పీజీ కళాశాల మాదిగ విద్యార్థిని విద్యార్థులతో మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా ఇన్చార్జ్ సామ్రాట్ ప్రకాష్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లును వచ్చే పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో ప్రవేశపెట్టాలనే డిమాండ్‌తో ఈ నెల 11న మందకృష్ణ మాదిగ నాయకత్వంలో హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్ మైదానంలో మాదిగ ఉపకులాల విశ్వరూప మహాసభను నిర్వహించనున్నారన్నారు. ఈ సమావేశానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హాజరవుతున్నారన్నారు. మాదిగ విద్యార్థినీ విద్యార్థులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి ఉమ్మడి మెదక్ జిల్లా ఇంఛార్జి సామ్రాట్ అజయ్ మాదిగ, ఎంఎస్‌పి తెలంగాణ రాష్ట్ర నాయకులు మైసా రాములు, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ముంద్రాతి కృష్ణ మాదిగ, కాలేజ్ కన్వీనర్లు రేఖ మాదిగ, పూజా మాదిగ, బానుప్రసాద్ మాదిగను నియమించారు. అశ్విని మాదిగ, పూజా మాదిగ, పల్లవి మాదిగ, రాకేశ్ మాదిగ, రాణి మాదిగ, వంశీ మాదిగ, మౌనిక బుడగ జంగం, అవంతిక మాదిగ, రేవతి మాదిగ, భవాని మాదిగ, రాజశేఖర్ మాదిగ, కార్తీక తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల గురించి మ్యానిఫెస్టోలలో చేర్చాలి



నవతెలంగాణ-కొండపాక

కార్మికుల సమస్యల పైన ఎన్నికలలో నిలబడే పార్టీలు మ్యానిఫెస్టోలో పెట్టకపోవడం దారుణమని సీఐటీయూ మండల కార్యదర్శి అమ్ముల బాల్ నర్సయ్య అన్నారు. మంగళవారం సీఐటీయు ముఖ్య కార్యకర్తల సమావేశం విశ్వనాథ్‌పల్లి గ్రామపంచాయతీ హనుమాన్ దేవాలయం ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్ముల బాల్‌నర్సయ్య మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ఎన్నికల రాగానే ఆగమేఘాల మీద తిరుగుతూ ప్రజా సమస్యలు పరిష్కరిస్తామని మేనిఫెస్టోలు ఇచ్చి ఆ మేనిఫెస్టోలో కార్మికుల గురించి మాట్లాడకపోవడం చర్చించకపోవడం చూస్తుంటే విడ్డూరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు బర్మ కొమురయ్య, జాలిగామ ప్రభాకర్, లలిత, భాగ్యమ్మ యమున, గొడుగు నారాయణ, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి తాటోజు రవీంద్రచారి పాల్గొన్నారు.

ఘనంగా లక్ష్మీనారాయణ జయంతి వేడుకలు



తెలంగాణ తొలి ఉద్యమకారుడు నెల్లి లక్ష్మీనారాయణ ముదిరాజ్

నవ తెలంగాణ-సిద్దిపేట

హైదరాబాద్ మాజీ మేయర్ మహారాజ్ గంజి మాజీ శాసనసభ్యులు నెల్లి లక్ష్మీనారాయణ ముదిరాజ్ తెలంగాణ తొలి ఉద్యమకారుడనీ పట్టణ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు మిద్దె రవి ముదిరాజ్, ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్‌లు అన్నారు. మంగళవారం లక్ష్మీనారాయణ జయంతి పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిద్దిపేట నియోజకవర్గ జేఏసీ చైర్మన్ పడిగే ప్రశాంత్ ముదిరాజ్, సోషల్ మీడియా జిల్లా చేర్మెన్ సుతారి రాజు ముదిరాజ్ లతో కలసి వారు మాట్లాడుతూ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షునిగా, హైదరాబాద్ నగర మేయర్ ఉన్న నెల్లి లక్ష్మీనారాయణ ముదిరాజ్, 1969లో తెలంగాణ ఏర్పాటు కోసం జరిగిన తొలి ఉద్యమంలోనే ఆయన కీలక భూమిక పోషించి, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఉద్యమం చేశారని , అప్పటికే హైదరాబాద్ మేయర్ గా ఆయన ఉన్నారని, పదవి సైతం పక్కనపెట్టి తెలంగాణ కోసం పోరాటము చేసిన గొప్ప ఉద్యమకారుడని అన్నారు. తెలంగాణ కోసం పోరాటం చేసిన ముదిరాజ్ బిడ్డల విగ్రహాలను ట్యాంక్ బండ్ పైన ప్రభుత్వం ఏర్పాటు చేయాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పైస రామకృష్ణ, చెంది శ్రీనివాస్, పుల్లూరి సుధాకర్, తోడేంగల నవీన్, యాట రాజేష్, కొంతం శ్రావణ్, ఈర్ల సత్యం, గాడిచర్ల యాదగిరి, జీకురి శ్రీనివాస్, వెంకటస్వామి పాల్గొన్నారు.

పిల్లల కోసం తొలిమెట్టుపై అవగాహన



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

పిల్లల్లో అభ్యాసన నైపుణ్యాలను అభివృద్ధి పరచడమే ధ్యేయంగా జాతీయ సేవా పథక విభాగం కృషి ఎంతైనా ఉందని మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఉమా శశి అన్నారు. మంగళవారం కళాశాలలో జాతీయ సేవా పథకం విభాగం ఆధ్వర్యంలో పిల్లల కోసం తొలిమెట్టు అనే కార్యక్రమంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఉన్నత విద్య శాఖ కమిషనర్ వాకాటి కరుణ సూచనల మేరకు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల పిల్లల్లో అభ్యసన నైపుణ్యాలను అభివృద్ధి పరచడానికి పిల్లల కోసం తొలి మెట్టు వర్క్ షాపును నిర్వహించామన్నారు. ఇందులో పాఠశాలల్లో విద్యను అభ్యసించే విద్యార్థిని, విద్యార్థులలో డ్రాప్ అవుట్ రేటును తగ్గిస్తూ, ప్రాథమిక విద్యా ప్రమాణాలను పెంచడానికి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తమ వంతు కృషి చేయాలన్నారు. కరోనా కారణంగా ప్రాథమిక విద్యా ప్రమాణాలు బాగా క్షీణించాయన్నారు. ఒకటవ తరగతి నుంచి ఐదవ తరగతి విద్యార్థులకు విద్యను బోధించేటప్పుడు వారి మనోభావాలకు, ఆలోచనలకు దగ్గరగా ఉండేటట్లు బోధించాలన్నారు. అప్పుడే వెనుకబడిన సబ్జెక్టులలో మంచి ఫలితాలను సాధిస్తారన్నారు. ఈ కార్యక్రమానికి ఎన్ఎస్ఎస్ యూనిట్ కస్తూరిబాయ్, పీవో డాక్టర్ పి.జయరాజు, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

బంగారు నంది అవార్డుకు ఎంపికైన కృష్ణమాచార్యులు



నవతెలంగాణ-నంగునూరు

వల్లూరి ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాసరావు చేతుల మీదుగా నంగునూరు మండలం గట్ల మల్యాల గ్రామానికి చెందిన కర్ణ కంటి కృష్ణమాచార్యులకు బంగారు నంది అవార్డు ఎంపికయ్యారు. శుభ కార్యక్రమాలను చేస్తూ మన్నన పొందినందుకు వల్లూరి ఫౌండేషన్ వారు బంగారు నంది అవార్డు, స్వర్ణ కంకణ అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా కర్ణకంటి కృష్ణమాచార్యులను నంగునూరు మండల వైస్ ఎంపీపీ కర్ణకంటి రేణుక వేణుగోపాల్, గ్రామ యువకులు అభినందించి సన్మానించారు.

కాంగ్రెస్‌ను గెలిపించి బీఆర్ఎస్‌కు బుద్ధి చెప్పాలి



మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

బీఆర్ఎస్ ప్రజా ద్రోహం, అధికార దుర్వినియోగానికి పాల్పడిందని కాంగ్రెస్‌ను గెలిపించి బీఆర్ఎస్ పార్టీకి బుద్ధి చెప్పాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం సీపీఐ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతో సీపీఐ మద్దతు కుదిరిందని తెలిపారు. రాష్ట్ర ఎన్నికల కో కన్వీనర్ చాడ వెంకటరెడ్డికి, హుస్నాబాద్ నియోజకవర్గ కన్వీనర్‌గా మంద పవన్‌కు ఎన్నికల బాధ్యతలు అప్పగించారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ప్రత్యేక బస్సు సౌకర్యాన్ని సద్వినియోగపర్చుకోవాలి



హుస్నాబాద్ ఆర్టీసీ డిఎం వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

అయ్యప్ప స్వామి దర్శనం కోసం శబరిమలకు వెళ్లే ప్రయాణికులు హుస్నాబాద్ నుంచి ప్రత్యేక బస్సు సౌకర్యాలను వినియోగించుకోవాలని హుస్నాబాద్ ఆర్టీసీ డిఎం వెంకటేశ్వర్లు కోరారు. ఆర్టీసీ కొత్తగా కొనుగోలు చేసిన సూపర్ లగ్జరీ బస్సులను అయ్యప్ప దర్శనం కోసం భక్తులకు బస్సు సౌకర్యాన్ని కల్పించిందన్నారు. ఎల్ఈడి టీవీతో పాటు సెల్ చార్జింగ్ సౌకర్యం పుష్ బ్యాక్ సీట్లు లాంటి సదుపాయాలు ఉన్నాయన్నారు. శబరిమలకు వెళ్లే దారిలో ఉన్న ఇతర పుణ్యక్షేత్రాలను దర్శించుకునే వెసులు బాటు ఉందన్నారు. శబరిమలై వెళ్లే భక్తులకు ఆర్టీసీ ప్రత్యేక రాయితీ కల్పించిందన్నారు. ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని పూర్తి వివరాలకు ఫోన్ నెంబర్‌కు 9959225930 సంప్రదించాలన్నారు.

టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో సభ్యత్వ కార్యక్రమం



నవతెలంగాణ-గజ్వేల్

టీపీటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ సభ్యత్వ నమోదు సమస్యల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఎస్ కనకయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయుల పెండింగ్ బిల్స్ , పెండింగ్ డి.ఏ లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా బదిలీ ఉత్తర్వులు పొంది రిలీవ్ కానీ ఉపాధ్యాయులను ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి రిలీవ్ చేయాలన్నారు. 317 జీవో బాధితులకు న్యాయం చేయాలని, 13 జిల్లాల భార్య భర్తల బాధితులకు సొంత జిల్లాలకు పంపాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ రాజులు, జిల్లా కార్యదర్శి విద్యాసాగర్, గజ్వేల్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాప గారి పాపిరెడ్డి, తాళ్ల నాగరాజు, జిల్లా కౌన్సిలర్లు శ్రీనివాస్ యాదవ్, కరుణాకర్, సీనియర్ కార్యకర్తలు పంబాల ఎల్లయ్య, దమ్మని మల్లయ్య, దేవసాని వేణు, భాస్కర్, శ్రీనివాస్ గౌడ్, మల్కభాస్కర్, రమేష్ పాల్గొన్నారు ..

హుస్నాబాద్‌లో కురిసిన వర్షం తడిసిన ధాన్యం



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్‌లో మంగళవారం ఒక్క సారిగా మబ్బులు వచ్చి అకస్మాత్తుగా వర్షం కురిసింది. దీంతో మార్కెట్ యార్డు, కల్లాల వద్ద ఉన్న ధాన్యం పూర్తిగా తడిసింది. వర్షం పడటంతో రైతులు అయోమయానికి గురయ్యారు. మార్కెట్ యార్డులో థార్పాలిన్లు అందుబాటులో లేక పోవడంతో ధాన్యం పూర్తిగా తడిసింది. తెలంగాణకు వర్ష సూచన ఉందని తెలిసిన అధికారులు థార్పాలిన్లు అందుబాటులో ఉంచకపోవడంపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేశారు. మరో నాలుగు రోజులపాటు తెలంగాణకు వర్ష సూచన ఉండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మార్కెట్ యార్డులో ఇప్పటికైనా అధికారులు థార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

నాడు మూసివేతలు.. నేడు ప్రారంభోత్సవాలు

- సీఎం నాయకత్వంలో పారిశ్రామిక రంగంలో విప్లవాత్మక మార్పులు
- శాసనమండలి మాజీ చైర్మన్ భూపాల్ రెడ్డి, ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి



నవతెలంగాణ-పటాన్‌చెరు

ఉమ్మడి రాష్ట్రంలో ప్రభుత్వాల నిర్లక్ష్యం మూలంగా పారిశ్రామిక రంగం తీవ్ర ఒడిదుడుకులు ఎదుర్కొందని, నేడు సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా వేలాది పరిశ్రమలు ప్రారంభమవుతున్నాయని శాసన మండలి మాజీ చైర్మెన్ భూపాల్ రెడ్డి, బీఆర్‌ఎస్ అభ్యర్థి, స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్‌చెరు మండలం పాటి గ్రామ చౌరస్తాలోని ప్రయివేటు ఫంక్షన్ హాల్‌లో మంగళవారం ఏర్పాటుచేసిన పటాన్‌చెరు ఫౌండ్రీస్ అసోసియేషన్ సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మినీ ఇండియాగా పేరు పొందిన పటాన్‌చెరు నియోజకవర్గంలో 6 వేలకు పైగా పరిశ్రమలు తమ ఉత్పత్తిని కొనసాగిస్తున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం సీఎం కేసీఆర్ సులభతర వాణిజ్య విధానం తీసుకుని వచ్చి నూతన పరిశ్రమలకు రాష్ట్రాన్ని స్వర్గధామంగా తీర్చిదిద్దారన్నారు. కార్మికుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ, వారి ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ విజయానికి ప్రతీ ఒక్కరు సహకరి ంచాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ విజయ్ కుమార్, కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు అంజయ్య, శంకర్ యాదవ్, అసోసియేషన్ ప్రతినిధులు ఆనంద రెడ్డి, వెంకటేశ్వర్లు, ఐలా అధ్యక్షులు రమేష్, భారీ సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

ఫోటోగ్రాఫర్ల సంక్షేమానికి కృషి..

పటాన్చెరు నియోజకవర్గంలోని ఫోటోగ్రాఫర్ల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని ఎమ్మెల్యే జి.ఎం.ఆర్ తెలిపారు. పటాన్చెరు పట్టణంలోని జీఎంఆర్ ఫంక్షన హాల్‌లో ఏర్పాటుచేసిన ప్రొఫెషనల్ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ సమావే శానికి ఎమ్మెల్యే జీఎంఆర్ ముఖ్య అతిథిగా జరిగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో ఫోటోగ్రాఫర్లకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ఎన్నికల అనంతరం ఫోటోగ్రాఫర్ల భవన నిర్మాణానికి సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఫోటోగ్రా ఫర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు అనిల్, మాజీ అధ్యక్షుడు కృష్ణ యాదవ్, పవన్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



బీఆర్‌ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని హద్నూర్ గ్రామానికి చెందిన పలువురు జహీరాబాద్‌లో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మాణిక్‌రావు, డీసీఎంఎస్ చైర్మెన్ శివకుమార్, టీఎస్ఐడీసీ చైర్మెన్ తన్వీర్, ఎస్సీ కార్పొరేషన్ చైర్మెన్ నరో త్తం, మండల నాయకుల ఆధ్వర్యంలో మంగళవారం బీఆర్‌ఎస్ తీర్థం పుచ్చు కున్నారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ మండలాధ్యక్షులు రవీందర్ మాట్లా డుతూ.. బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపట్టిన పథకాలకు ఆకర్షితులై పార్టీలో పెద్ద ఎత్తున చేరుతున్నారన్నారు. పార్టీలో చేరిన వారిలో ఖలీల్ చౌదరి, సుధాకర్, మస్తాన్, తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ దేశెట్టి పాటిల్, హద్నూర్ రాజ్‌కుమార్, ప్రవీణ్ ఉపసర్పంచ్ షబ్బీర్ ఖాన్ తదితరులున్నారు.

కాంగ్రెస్‌లోకి పుల్కల్ సర్పంచ్ శ్రావణ్ కుమార్

నవతెలంగాణ-పుల్కల్

మాజీ డిప్యూటీ సీఎం దామోదర్ రాజనర్సింహ స్వగృహ ంలో ఆయన కూతురు త్రిష దామో దర్ సమక్షంలో పుల్కల్ సర్పంచ్ డప్పురి శ్రావణ్ కుమార్ మంగళవారం కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అవినీతి అక్రమాలతో, మోసపూరిత వాగ్దానాలతో ప్రజలను మభ్యపెడుతున్న బీఆర్‌ఎస్‌కు ఈ అసెంబ్లీ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. దామోదర్ రాజనర్సింహ గెలుపు కోసం తనవంతు కృషి చేస్తానన్నారు.



బొల్లారంలో ఎమ్మెల్యే సతీమణి ఇంటింటా ప్రచారం

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గూడెం మహిపాల్‌రెడ్డి సతీమణి యాదమ్మ సోమవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బొల్లారంలోని హనుమాన్ టెంపుల్‌లో ప్రత్యేక పూజలు నిర్వహించి.. అనంతరం మాజీ జెడ్పీటీసీ కొలను బాల్ రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ కొలను రోజాబాల్‌రెడ్డి ఆధ్వర్యంలో పాతబస్తీ, పోచమ్మ బస్తీ, బీరప్ప బస్తీ, కొత్త బస్టాండ్ వరకు ఇంటింటా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా చైర్మెన్ కొలను రోజా బాల్ రెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులతో గూడెం మహిపాల్‌రెడ్డి లక్ష ఓట్ల మెజార్టీతో హ్యాట్రిక్ విజయం సాధిస్తాడని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు హన్మంతు రెడ్డి, వేణుపాల్ రెడ్డి, జైపాల్ రెడ్డి, సాయి కిరణ్ రెడ్డి, శ్రీకాంత్ యాదవ్, బీరప్ప యాదవ్, రాధ పరుశు రాం, సతీష్, రత్నం , పుండరీకం, ప్రభునాయక్, పి.లక్ష్మారెడ్డి, లాలయ్య, శారద, విజయ్‌రెడ్డి, శేషారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

చింతా ప్రభాకర్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరికలు





నవతెలంగాణ-కొండాపూర్

మండలంలోని మనసాన్పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఆ పార్టీలను వీడి.. సర్పంచ్ అనిత నర్సింలు ఆధ్వర్యంలో చింతా ప్రభాకర్ సమక్షంలో మంగళవారం బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి చింతా ప్రభాకర్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తన గెలుపు కోసం పనిచేస్తే, ఐదేండ్లు ఎల్లవేళలా వారికి అందుబాటులో ఉండి అభివృద్ధి పనులు చేసి, సమస్యలు పరిష్కరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పద్మావతి పాండురంగం, పార్టీ గ్రామాధ్యక్షులు గోపాల్ రెడ్డి,మల్లేశం యాదవ్, రామగౌడ్,గోపాల్ బాలయ్య, ప్రైవేట్ ఉపాధ్యాయులు రాములుయాదవ్, బందయ్యా, కిష్టయ్య, హబీబ్,విట్టల్ రెడ్డి మాజీ పార్టీ నాయకుడు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సదాశివపేట : మండంలోని పొట్టిపల్లి గ్రామానికి చెందిన 20మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఆ పార్టీని వీడి స్థానిక సర్పంచ్ ఇంగ్లపు అశోక్, గ్రామశాఖ అద్యక్షులు పి.మహేంద్ర నాథ్, మండల నాయకులు పి.ఉదయ భాస్కర్ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చింతా ప్రభాకర్ సమక్షంలో మంగళవారం బీఆర్‌ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారిలో బేగరి మాణయ్య, బేగరి బాలరాజు, బేగరి బుజంత్ రావు, బేగరి సుజంత్ రావు, కొర్మణి శేఖర్, కొర్మణి రమేష్, హన్మయిపేట సంతోష్, ఇంగ్లపు యేసయ్య, తలారి చంద్రయ్య మహిళా కార్యకర్తలు పడకంటి సుశీల, పడకంటి వినోద, బేగరి లక్ష్మీ, బేగరి అంబమ్మ, బేగరి రత్నమ్మ, కొర్మణి శివలీల తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షలు పెద్దగొల్ల అంజనేయులు, మండల నాయకులు నరేష్ గౌడ్, మరియు హన్మంత్ రెడ్డి పాల్గొన్నారు.

ఎల్లమ్మ గుడి నిర్మాణాన్ని అడ్డుకున్న అధికారులు

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం



బొల్లారం మున్సిపల్ పరిధిలోని శ్రీరామ్‌నగర్ కాలనీలో శ్రీ రేణుక ఎల్లమ్మ గుడి నిర్మాణాన్ని హెచ్ఎండబ్ల్యూఎస్ అధికారులు అడ్డుకున్నారు. స్థానికులు గుడిలో పూజలు నిర్వహిస్తుండగా.. అధికారులు గుడి నిర్మాణాన్ని కూల్చివేయడానికి రావడంతో ఉద్రిక్తత నెలకొంది. అక్కడ స్వయంగా రేణుక ఎల్లమ్మ వెలిసిందంటూ ప్రజలు పెద్ద ఎత్తున పూజలు చేస్తున్నారు. కాగా ఆ స్థలం హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లయ్ చెందిందని.. ఆ స్థలంలో గుడి నిర్మాణం చేపడితే కేసులు నమోదు చేస్తామని అధికారులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆదినారాయణ, గంగాధర్, వెంకన్న, పరుశురాం, చిన్నయ్య రాము పాల్గొన్నారు.

గ్రామాల్లో బీఆర్‌ఎస్ శ్రేణుల ప్రచారం



నవతెలంగాణ-కంది

మండలంలోని ఆరుట్ల, బేగంపేట్, చిద్రుప్ప తదితర గ్రామాల్లో బీఆర్‌ఎస్ శ్రేణులు బైక్ ర్యాలీతో మంగళవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఓట్లకోసం వచ్చి పోయే వాళ్లు కాంగ్రెస్ నాయకులని, జగ్గారెడ్డి కల్లబొల్లి మాటలు నమ్మొద్దన్నారు. బీఆర్‌ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు కొండల్ రెడ్డి, సరళ పుల్లారెడ్డి, మధుసూదన్ రెడ్డి, కాసల బుచ్చిరెడ్డి, రాంరెడ్డి, క్రిష్ణ గౌడ్, శంకర్ గౌడ్, ఖాజా ఖాన్, ప్రభాకర్ రెడ్డి, నరహరి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దామోదర్ పై అసత్య వార్తలు రాయడం సిగ్గుచేటు



నవతెలంగాణ-పుల్కల్

ఈ అసెంబ్లీ ఎన్నికల్లో అందోల్ నియోజకవర్గం నుంచి మాజీ ఉపముఖ్యమంత్రి దామోదర్ రాజనర్సింహ బరిలో ఉన్నప్పటికీ.. 'దామోదర కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పనున్నారు' అని మంగళవారం ఓ టీవీ ఛానల్ ప్రసారం చేయడాన్ని స్థానిక కాంగ్రెస్ శ్రేణులు తీవ్రంగా ఖండిస్తు న్నారు. ఈ సందర్భంగా పార్టీ చౌటకూర్ మండ లాధ్యక్షులు నత్తి దశరథ్ స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక కావాలనే పలువురు ఇలాంటి పుకార్లు పట్టిస్తున్నారన్నారు. ఇప్పటికే వందల సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు జరుగు తుండడంతో.. అధికార పార్టీ నాయకులకు ఓట మి భయం పట్టుకుందన్నారు. ఎలాగోలా దెబ్బ తీయాలనే దురుద్దేశాలతో దామోదర్ పై తప్పుడు వార్తలు ప్రచురిస్తున్నారన్నారు. ఆరు నూరైనా నూరు ఆరైనా దామన్న మడమతిప్పడు.. పార్టీ మారడు అన్నారు. ఈ ఎన్నికల్లో అందోల్‌పై కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయమన్నారు.

దామరచెరువులో భూపాల్‌రెడ్డికి ఏకగ్రీవ మద్దతు



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

నిజాంపేట్ మండలం దామరచెరువు గ్రామస్తులు బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మహారెడ్డి భూపాల్‌రెడ్డికి మద్దతు తెలుపుతూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ సందర్భంగా మంగళవారం ఆ గ్రామంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. నారాయణఖేడ్‌తో పాటు ఈ గ్రామాన్ని కూడా మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామానికి చెందిన సుమారు 200 మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఆయన సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరినారు. చేరిన వారిలో అశోక్, మన్నె నర్సింలు, మంగలి అశోక్,మంగలి అంజయ్య,మన్నె విఠల్,మన్నె కిష్టయ్య, మన్నె సంగమేష్,లంబడి విఠల్,లంబడి సంతోష్, లంబడి శివరాం, కొత్తపల్లి బాల్ రాజ్ తదితరులున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షులు పరమేష్, సర్పంచ్ మల్లేశం, ఉపసర్పంచ్ సంగమేష్, ప్రభుత్వ న్యాయ వాది లక్ష్మణ్‌రావు, అడ్వకేట్ బస్వరాజ్ తదితరులు పాల్గొన్నారు.

కబ్జాల నుంచి పంచాయతీ ఆస్తులను కాపాడుకుందాం

సర్పంచ్‌తో వార్డు సభ్యులు వాగ్వివాదం

నవతెలంగాణ-గుమ్మడిదల

'కబ్జా కోరల నుంచి పంచాయతీ ఆస్తులను కాపాడుకుందాం' అని గుమ్మడిదల పాలకవర్గం సమావేశంలో సర్పంచ్ చిమ్ముల నరసింహారెడ్డితో వార్డు సభ్యులు వాగ్వివాదానికి దిగారు. మంగళవారం ఏర్పాటు చేసిన పాలకవర్గం సమావేశంలో.. పలువురు వార్డు సభ్యులు మాట్లాడుతూ... వెంచర్ల యాజమాన్యం పంచాయతీ కోసం కేటాయించిన స్థలం అన్యాక్రాంతానికి గురవుతున్నదంటూ సభాముఖంగా మండిపడ్డారు. దాంతో సర్పంచ్ వెంటనే స్పందించి.. పాలకవర్గం సభ్యులు, పంచాయతీ సిబ్బందితో కలిసి.. వెంచర్ల వారు పంచాయతీకి కేటాయించిన 680 గజాల భూమిని టేప్‌తో కొలిచారు. అది పంచాయతీ ఆస్తిగా బోర్డులు కూడా ఏర్పాటు చేస్తున్నట్టు కార్యదర్శి రాములు తెలిపారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాలకవర్గం సభ్యులు మాట్లాడుతూ.. శ్రీ భూమి డెవలపర్స్ వెంచర్ యాజమాన్యం పంచాయతీ కోసం కేటా



యించిన స్థలాన్ని.. ఆ వెంచర్‌లో భూమి కొనుగోలు చేస్తున్న వారికి పార్కుగా చెబుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే రైతులు పొలాలకు వెళ్లడానికి దారిలేకుండా కాంపౌండ్ నిర్మాణం చేపట్టిందని.. వెంటనే దాన్ని తొలగించాలన్నారు. వెంటనే సంబంధిత పత్రాలతో పంచాయతీ కార్యాలయాన్ని సంప్రదించాలన్నారు. లేని పక్షాన సంబంధిత జిల్లా పంచాయతీ అధికారుల అనుమతులతో కఠిన చర్యలు తీసుకుంటామని కార్యదర్శి రాములు సూచించారు.

బీజేపీ ఆధ్వర్యంలో ప్రచారం..

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం



బీజేపీ పటాన్‌చెరు అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే టి.నందీశ్వర్ గౌడ్ సతీమణి సంధ్య మంగళవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బొల్లారంలోని హనుమాన్ టెంపుల్‌లో ప్రత్యేక పూజలు నిర్వహించి.. అనంతరం 22 వార్డు కౌన్సిలర్ పి.సరితా శ్రీకాంత్ రెడ్డి, భరత్ చారీ ఆధ్వర్యంలో ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా పి.సరిత శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ.. బీజేపీకి ఓటు వేసి.. నందీశ్వర్ గౌడ్‌కి మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బొల్లారం మున్సిపల్ బీజేపీ మాజీ అధ్యక్షుడు వి.భరత్ చారి, బిజెపి యువ నాయకుడు విద్యాకాంత్‌రెడ్డి, రోహిత్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.



బొల్లారం మున్సిపల్ పరిధిలోని బీరప్ప బస్తిలో 11వ వార్డు లాయర్ లక్ష్మణ్ ఆధ్వర్యంలో నందిశ్వర్ గౌడ్‌కు మద్దతుగా మహిళా మోర్చా ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో అభ్యర్థి నందిశ్వర్ గౌడ్ కూతురు అనిషా గౌడ్, కోడలు అలైఖ్య, బీజేపీ ఎన్ఆర్ఐ ఇంచార్జి బిందు, గిరిజ, బీజేపీ జిల్లా సీనియర్ నాయకులు టీ. రవీందర్ రెడ్డి, జిల్లా మహిళా కార్యవర్గ సభ్యులు మేఘన రెడ్డి, మహిళా అధ్యక్షురాలు సరిత, మాజీ మహి ళా మోర్చా అధ్యక్షురాలు డి.స్రవంతి రెడ్డి, సీనియర్ నాయకులు నంది భాయ ,శ్రీను, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఖేడ్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా సురేష్ షెట్కర్



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

కాంగ్రెస్ పార్టీ నారాయణఖేడ్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా సురేష్ షేట్కర్‌కు టికెట్ కేటాయించింది. కాంగ్రెస్‌కు కంచుకోటగా ఉన్న ఖేడ్‌లో ఇప్పటివరకు అభ్యర్థిని ఖరారు చేయకపోవడంతో.. ఇన్ని రోజులు పార్టీ శ్రేణులు అయోమయంలో పడ్డారు. ఎట్టకేలకు మూడో లిస్ట్‌లో సురేష్ షెట్కార్‌కు అవకాశం దక్కింది. కాగా ఆయన 2004లో ఎమ్మెల్యేగా, 2009లో ఎంపీగా పనిచేశారు. 2014లో ఎంపీగా పోటీ చేసి ఓడిపోయారు.

చెరకు ఫ్యాక్టరీ గానుగ జరిగేనా ?



నవతెలంగాణ-న్యాల్‌కల్

చెరకు క్రషింగ్‌పై ఇప్పటివరకు ఎలాంటి స్పష్టతా రాకపోవడంతో చెరకు రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ యేడు అసలు గానుగ జరుగుతుందా.. లేదా అనే ఆవేదనవ వ్యక్తం చేస్తున్నారు. మిర్జాపూర్ (బి) గ్రామానికి చెందిన చెరకు రైతులు విలాస్ రెడ్డి, చంద్రన్న మాట్లాడుతూ.. స్థానికంగా అధిక మొత్తంలో చెరకు పంట పండే రైతులు ఉన్నప్పటికీ ఫ్యాక్టరీ ఈ సీజన్ క్రషింగ్ పై ఇప్పటివరకు ఏలాంటి స్పష్టత ఇవ్వలేదన్నారు. ఏడాది అవుతున్నా పెండింగ్ బిల్లులు కూడా చెల్లించని పరిస్థితి ఉన్నదని వాపోయారు. ఇప్పటికైనా ఫ్యాక్టరీ గానుగ ప్రారంభించి రైతులకు ఇబ్బందులు దూరం చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి క్రషింగ్ జరిగేలా చొరవ తీసుకోవాలన్నారు.

బీఆర్ఎస్ శ్రేణుల ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-గుమ్మడిదల

మండలంలోని అన్నారం గ్రామ పరిధిలో బీఆర్ఎస్ శ్రేణులు మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే గూడెం మహిపా ల్‌రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాల పథ కం, కేసీఆర్ సారథ్యంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనుల గురించి ప్రజలకు వివరించారు. గూడెం మహిపాల్‌రెడ్డితోనే గ్రామాభివృద్ధి సాధ్యమైందని..మూడోసారి కూడా ఆయననే గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులుగా బురాని మధు



నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక మున్సిపాలిటీ పరిదిలోని ధర్మాజీపేట 9వ వార్డుకు చెందిన చింతల కుమార్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులుగా బురాని మధు, ఉపాధ్యక్షులుగా నియమితుయ్యారు. వీరికి కాంగ్రెస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి చెరుకు శ్రీనివాస్ రెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు కొంగరి రవి,దుబ్బాక మున్సిపాలిటీ అధ్యక్షులు నర్మెట ఏసు రెడ్డి, దుబ్బాక మున్సిపాలిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాస్టర్ బురాని శ్రీకాంత్, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు గట్టు శ్రీకాంత్, కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్ణంపల్లి రమేష్ గౌడ్ తదితరులున్నారు.


మాదిగల విశ్వరూప మహాసభ విజయవంతం చేయండి



నవతెలంగాణ-మర్కుక్

హైదరాబాదులోని పెరేడ్ గ్రౌండ్‌లో నవంబర్ 11న జరిగే విశ్వరూప మహాసభకు పెద్ద ఎత్తున తరలిరావాలని మర్కుక్ మండలంలోని చేబర్తి ఎంఆర్పీఎస్ నాయకులు తెలిపారు. మంగళవారం మండలంలోని చేబర్తి గ్రామంలో మాదిగల విశ్వరూప మహా సభ కరపత్రం విడుదల చేశారు. మాదిగల మాదిగ ఉపకులాల ప్రజలు అధిక సంఖ్యలో వచ్చి విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బొమ్మని మహేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బొమ్మని దయాకర్ మాదిగ, చాట్లపల్లి శ్రీరామ్ మాదిగ, బొమ్మని బాలకృష్ణ మాదిగ, చాట్లపల్లి రాజశేఖర్ మాదిగ, బొమ్మని భాను కుమార్ మాదిగ, నాయకులు మల్లేశం, బాబు, ప్రదీప్, బాబు, రమేష్, గణేష్, హరి, తదితరులున్నారు.

వర్గీకరణకు మద్దతు తెలిపిన పార్టీలకు పుట్టగతులుండవు



నవతెలంగాణ-రాయపోల్

చట్ట విరుద్ధమైన ఎస్సీ వర్గీకరణకు మద్దతు తెలిపి, కాల యాపన చేస్తున్న రాజకీయ పార్టీలకు రాబోయే ఎన్నికలలో తగిన గుణ పాఠం చెపామని మాల మహానాడు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు జంజీరపు ఎల్లేష్ అన్నారు. మంగళవారం రాయపోల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణతో దళితుల మధ్య విభేదాలు సృష్టించి పబ్బం గడుపుతున్న రాజకీయ పార్టీలకు, దళిత సంఘాల నాయకులకు తగిన గుణ పాఠం చెప్తామని హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి విజయ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పాకనాటి రాజు, మాల మహానాడు జిల్లా నాయకులు దేవరాజ్, మల్లయ్య పాల్గొన్నారు.

ఈసీ నిబంధనలకు అనుగుణంగా పనిచేయాలి





నవతెలంగాణ-జోగిపేట, నారాయణఖేడ్‌రూరల్

ఈసీ నిబంధనలకు అనుగుణంగా పనిచేయాలని జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ శరత్ అధికారులకు సూచించారు. నారాయణఖేడ్ డివిజన్ ఎన్నికల కేంద్రాన్ని, అందోల్ నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర శాసనసభ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన నేపథ్యంలో నామినేషన్లు సమర్పించేం దుకు వచ్చే అభ్యర్థులకు అవసంమైన వసతులు అన్ని అందుబాటులో ఉంచాలని, హెల్ప్ డెస్క్ ద్వారా సాయం అందించాలన్నారు. అవసరమైన దంఖాస్తు ఫారాలను సిద్ధంగా ఉంచాలన్నారు. ఈసీ మార్గదర్శకాలకు అనుగుణంగా, నియమ నిబంధనలు అన్ని అమలయ్యేలా చూడాలన్నారు. నామినేషన్ల స్వీకరణలో ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా జాగ్రత్తలు తీసుకోవా లన్నారు. అభ్యర్థులు సమర్పించే నామినేషన్ పత్రాలను తప్పులు లేకుండా క్షుణ్ణంగా పరిశీలించాలని, చెక్‌లిస్ట్ ఆధారంగా సరిచూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖేడ్ రిటర్నింగ్ అధికారి వెంకటేష్, అందోల్ రిటర్నింగ్ అధికారి పాండు, పోలీస్ అధికారులు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

సీపీఐ సొంత గూటికి కె.నర్సిములు



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ సీపీఐ జిల్లా కార్యదర్శి సయ్యద్ జలాలొద్దిన్ సమక్షంలో కె.నర్సిములు తిరిగి సీపీఐలో మంగళవారం చేరారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కమ్యూనిస్టు పార్టీ ప్రజల పక్షాన నిలిచి.. ప్రతీనిత్యం సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమిస్తామని, రాష్టంలో బీఆర్ఎస్ నియంత పాలన సాగిస్తున్నదన్నారు. కేంద్రంలో మొడి ప్రభుత్వం సామాన్య మధ్యతరగతి ప్రజలపై పెను భారాలు మోపుతున్నదన్నారు. కమ్యూనిస్టు పార్టీలు చిన్న పార్టీలని.. వారికి కార్యకర్తలు కూడా సరిగ్గా లేరని అన్నవారికి ఈ ఎన్నికల్లో కమ్యూనిస్టుల సత్తా ఏమిటో చూపిస్తామనిన్నారు. కార్యక్రమములో అజారోద్దీన్, అఫ్జల్, జంజీర్, శంకర్, రాజు, సుధాకర్, సంజీవ్, మొగులయ్య శాంతమ్మ, అమృతమ్మ అనితమ్మ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు ముగ్గురు కౌన్సిలర్లు రాజీనామా

ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మెన్ వైఖరికి నిరసనగానే.. : కౌన్సిలర్లు



నవతెలంగాణ-జోగిపేట

అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్, మున్సిపల్ చైర్మెన్ మల్లయ్యల వైఖరి వల్లే తాము బీఆర్ఎస్‌ను వీడుతున్నట్టు అందోల్ జోగిపేట మున్సిపల్ 12,14,20 వార్డుల కౌన్సిలర్లు కోరబోయిన నాగరాజు, పి.దుర్గేష్, చందర్ నాయక్‌లు తెలిపారు. మంగళవారం జోగిపేటలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో కోరబోయిన నాగరాజు మాట్లాడుతూ.. తాను 12వ వార్డు నుంచి బీఆర్ఎస్ టికెట్ ఇవ్వక పోవడంతో ఇండిపెండెంట్‌గా పోటీ చేసి గెలుపొందానన్నారు. గెలిచిన తర్వాత ఎమ్మెల్యే పిలిపించుకొని వార్డులో అభివృద్ధి పనులకు ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తానని హామీ ఇవ్వడంతో బీఆర్ఎస్‌లో చేరానన్నారు. పార్టీలో చేరిన తర్వాత ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మెన్ గానీ తనను పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వార్డు అభివృద్ధి కోసమే తాను పార్టీలో చేరానని అందరితో సమానంగా మున్సిపల్ పనులు మాత్రమే తనకు హామీనిచ్చిన పనులు మాత్రం ఇవ్వకుండా మోసం చేశారన్నారు. మున్సిపల్ చైర్మెన్ వైఖరిని పలుమార్లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోలేదన్నారు. జోగిపేట అభివృద్ధి దామోదర్ రాజనర్సింహ తోనే సాధ్యమని, ఈనెల 8లో కాంగ్రెస్ పార్టీలోకి వెళుతున్నట్టు స్పష్టం చేశారు. 14వ వార్డు కౌన్సిలర్ పి. దుర్గేష్ మాట్లాడుతూ.. కౌన్సిలర్‌గా ఎన్నికైన నుంచి వార్డుల అభివృద్ధి విషయంపై ఎన్నిసార్లు ఎమ్మెల్యేకు విన్నవించిన పట్టించుకోలేదని ఆరోపించారు. అర్హులైన వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని ఈ విషయంపై ఎమ్మెల్యేతో మొరపెట్టుకున్న పట్టించుకోలేదన్నారు. కాలనీ అభివృద్ధి పనుల విషయంలో పూర్తిగా నిర్లక్ష్యం చేశారన్నారు. అధికార పార్టీ ఎమ్మెల్యేగా ఉండి మున్సిపల్ భవనం పూర్తి చేయలేకపోయారన్నారు. తాము కాలనీలో చేసిన పనులకు కూడా బిల్లులు తీసుకునే పరిస్థితి లేదన్నా రు. 20వ వార్డు కౌన్సిలర్ చందర్ నాయక్ మాట్లాడుతూ.. వార్డ్ అభివృద్ధికి సహకరించడం లేదన్నారు. ఎన్నో అవమా నాలు ఇన్నాళ్లు భరిస్తూ వచ్చామన్నారు. తమ హక్కులను కూడా సాధించుకోలేకపోతున్నామన్నారు. దామోదర్ రాజనర్సింహతోనే అభివృద్ధి సాధ్యమని ఎన్నికల్లో ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించుకొని వార్డుల నెలకొన్న సమస్యలను పరిష్కరించుకుంటామన్నారు.

చక్కర ఫ్యాక్టరీని రక్షిద్దాం



నవతెలంగాణ-ఝరాసంగం

చక్కర ఫ్యాక్టరీని రక్షించి జహీరాబాద్ ప్రాంత రైతుల అస్తిత్వాన్ని కాపాడాలని సామాజిక ఉద్యమకారుడు, రైతు నేత, బీజేపీ నాయకులు ఢిల్లీ వసంత్ బర్దిపూర్ ఆశ్రమ స్వామీజీలకు విన్నవించారు. మండల పరిధిలోని బర్దిపూర్ గ్రామంలో గల శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమన్ని మంగళవారం సందర్శించారు. ఎల్గోయి గ్రామంలో చనిపోయిన రైతు దశరథ్ సమాధి వద్ద ఒకరోజు స్మశాన జాగరణ, రాత్రి నిద్ర చేసిన ఆయన.. మరో ఆలోచనను ఆశ్రమ పీఠాధిపతులైన 108 అవధూత గిరి మహారాజ్, డాక్టర్ సిద్దేశ్వర నందగిరి మహారాజ్‌లను కలిసి విన్నవించారు. భారతదేశంలో గ్రామీణ అభివృద్ధి కోసం భగవద్గీత సూత్రాల మీద విశ్వమానవ కల్యాణానికి లక్ష గ్రామాల వరకు కాలినడక ప్రారంభించి, కిరాయి సైకిల్‌లతో గ్రామాభివృద్ధి కోసం పనిచేసిన స్వాధ్యాయ ఉద్యమ పితామహుడైన పాండురంగ శాస్త్రి అత్తవాలే కృషి మనందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. ఈ విషయంలో ఆశ్రమ పీఠాధిపతులుగా మిగతా స్వామీజీలను ఏకం చేసి ధర్మాన్ని కాపాడదాం అని చెబుతూ జహీరాబాద్ ప్రజలకు జీవనాడైన చక్కెర కర్మాగారం కాపాడుకుందాం అని ప్రాధేయపడ్డారు. గత బకాయిలు కాకుండా, ఇప్పటికి ఈ సీజన్ క్రషింగ్ ప్రారంభం అయో మయంగా ఉందని.. దాంతో రైతులు ఎంతో నష్టపోయే ప్రమాదమున్నదని ఈ విషయంలో పార్టీలకు రాజకీ యాల కు అతీతంగా అందరూ కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆయన వెంట బీజేపీ నేతలు విశ్వనాథ్ యాదవ్, ఢిల్లీ వసం త్ బృంద సభ్యులు భూమన్ స్టీవెన్సన్, విష్ణువర్ధన్‌లు ఉన్నారు.

తనిఖీల్లో రూ.66,200 పట్టివేత

నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని హుసెల్లి సరిహదు చెక్‌పోస్ట్ వద్ద మంగళవారం చేపట్టిన వాహన తనిఖీల్లో రూ.66,200 పట్టుబడ్డాయి. హద్నూర్ ఎస్సై రాము నాయుడు తెలిపిన వివరాల ప్రకారం.. హుసెల్లి సరిహద్దు చెక్‌పోస్ట్ వద్ద మంగళవారం వాహనాలు తనిఖీలు చేస్తుండగా.. కర్ణాటక నుంచి ఓ కారులో ఎలాంటి ఆధారాల్లేకుండా తరలిస్తున్న రూ.66,200 పట్టుబడ్డాయి. ఆ నగదును సంగారెడ్డి ట్రెజరీ ఆఫీసుకు అప్పగిస్తున్నట్టు ఎస్సై తెలిపారు.



లిక్కర్‌పై ఉన్న శ్రద్ధ విద్యా వ్యవస్థపై లేదు

నవతెలంగాణ-జహీరాబాద్

కేసీఆర్‌కు లిక్కర్ ఆదాయంపై ఉన్న శ్రద్ధ.. విద్యా వ్యవస్థపై లేదని మాజీ మంత్రి, కాంగ్రెస్ జహీరాబాద్ ఏమ్మెల్యే అభ్యర్థి ఏ.చంద్రశేఖర్ విమర్శించారు. 'వస్తున్నా.. మీ కోసం' కార్యక్రమంలో భాగంగా జహీరాబాద్ పట్టణంలో మూడో రోజైన మంగళవారం ఎన్నికల ప్రచారా న్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే విద్య, ఉపాధి వ్యవస్థ కోసం ప్రత్యేక దృష్టి పెడతామన్నారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవడానికి రూ.5 లక్షలు అందిస్తామని, మహిళకు ప్రతినెలా రూ.2500 రూపాయలు అందిస్తామన్నారు. అలాగే 18 ఏండ్లు పైబడిన విద్యార్థిణులకు ఎలక్ట్రానిక్ స్కూటీ లు అందిస్తామన్నారు. కాబట్టి చేయి గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో జహీరాబాద్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నరసింహులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

జహీరాబాద్ నియోజకవర్గంలోని మొగుడంపల్లి, కోహిర్, ఝరాసంగం మండలంలోని యువత కాంగ్రెస్‌లో చేరారు. వారికి చంద్రశేఖర్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



పెండింగ్ డీఏలను వెంటనే విడుదల చేయాలి

నవతెలంగాణ-రాయపోల్

రాష్ట్రంలో ఉద్యోగ ఉపాధ్యాయులకు రావాల్సిన పెండింగ్ డీఏలను వెంటనే విడుదల చేయాలని, బదిలీ అయిన ఇంకా రిలీవ్ చేయని ఉపాధ్యాయులను వారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి వెంటనే రిలీవ్ చేయాలని టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ.భాస్కర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టీపీటీఎఫ్ సంఘ సభ్యత్వంలో భాగంగా సభ్యత్వ సేకరణ, సమస్యల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయులు అనేక సమస్యలతో బాధపడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ రాజులు, జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్, జిల్లా ఉపాధ్యక్షులు నరేందర్, జిల్లా కార్యదర్శి విద్యాసాగర్, రాయపోల్ మండల అధ్యక్షులు శేషాచారి, ప్రధాన కార్యదర్శి కనకరాజు, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ జి.సుధాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు దామెర రాజయ్య, రాములు గౌడ్, డి.నర్సింలు గౌడ్, సుగుణాకర్ రెడ్డి, మెట్టురామ్, వెంకటయ్య, వరప్రసాద్ కనకయ్య, నాగస్వామి పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని పాతూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్ పార్టీలో మంగళవారం మర్కుక్ వైస్ ఎంపీపీ బాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఎఫ్డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారి గుంటుపల్లి స్వామి, బోయిని బాలకృష్ణ, రాజు, బాబు, రాజు తదితరులున్నారు.

11న విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలి



నవతెలంగాణ-నంగునూరు

ఈనెల 11న జరిగే మాదిగ, మాదిగ ఉపకులాల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ నంగునూరు మండల ఇంచార్జి కందికట్ల రాజు మాదిగ, సీనియర్ నాయకులు ఆరెపల్లి కనకయ్య(దస్తగిరి) పేర్కొన్నారు. మంగళవారం నంగునూరు మండలంలోని ఖాతా, కొండంరాజ్ పల్లి, గట్లమల్యాల, అక్కెనపల్లి, ఘణపూర్ తదితర గ్రామాల్లో కరపత్రాలు, గోడ పత్రికలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ పిలుపుమేరకు హైదరాబాద్‌లో జరగబోయే ఈ సభను విజయవంతం చేయాలని, ప్రతి మాదిగ ఈ అంతిమ పోరాటంలో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

మీర్జాపూర్ సతీష్ కుమార్‌కు అండగా నిలవాలి



- మార్కెట్ చైర్మన్ ఎడబోయిన రజిని తిరుపతిరెడ్డి

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

మిర్జాపూర్ గ్రామంలో అన్ని విధాల అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే సతీష్ కుమార్‌కు ప్రజలంతా అండగా నిలవాలని హుస్నాబాద్ మార్కెట్ చైర్మన్ ఎడబోయిన రజిని తిరుపతిరెడ్డి అన్నారు. హుస్నాబాద్ మండలంలోని బీర్జాపూర్ గ్రామంలో సర్పంచ్ తరాల లత, మహేందర్‌తో కలిసి గ్రామంలో ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా రజిని మాట్లాడుతూ మీర్జాపూర్ గ్రామంలో పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్‌లు నిర్మించి ఇచ్చామన్నారు. గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంజూరు చేయించి ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లకావత్ మానస, మండల కోశాధికారి పొన్నబోయిన శ్రీనివాస్ పాల్గొన్నారు.

నేడు భారీ ర్యాలీతో కాంగ్రెస్ అభ్యర్థి పూజల హరికృష్ణ నామినేషన్



నవతెలంగాణ-సిద్దిపేట

భారీ ర్యాలీతో బుధవారం మరో సెట్ నామినేషన్ వేయనున్నట్లు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పూజలు హరికృష్ణ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ తన కుటుంబ సభ్యులతో, కాంగ్రెస్ ప్రతినిధులతో కలిసి ఎల్లమ్మ దేవాలయంలో పూజలు నిర్వహించి మొదటి సెటు నామినేషన్ వేశానన్నారు. మరో సెట్ నామినేషన్‌ను బుధవారం ముస్తాబాద్ చౌరస్తా నుంచి భారీ ర్యాలీగా పాత బస్టాండ్, సుభాష్ రోడ్, గాంధీ చౌక్ మీదుగా రిటర్నింగ్ కార్యాలయానికి వచ్చి నామినేషన్ వేస్తానని తెలిపారు. కాంగ్రెస్ నాయకుల సహకారంతో నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండాను ఎగురవేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ అబ్జర్వర్ ధనంజయ్ దేశముఖ, కాంగ్రెస్ నాయకులు బొమ్మల యాదగిరి, కలీముద్దీన్, సీతా బాలు, తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్‌ను భారీ మెజారిటీతో గెలిపిద్దాం



నవతెలంగాణ-కొండపాక

రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు కృషి చేసిన సీఎం కేసీఆర్‌ను భారీ మెజారిటీతో గెలిపిద్దామని డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కేసీఆర్‌కు మద్దతుగా కొండపాక మండలంలోని దుద్దెడ గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేళ్ల కాలంలో రాష్ట్రం అభివృద్ధి సాధించి దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. కేసీఆర్ ఎమ్మెల్యే కావడం మన అదృష్టమని గ్రామాలు పట్టణాలు అభివృద్ధి చెందాయన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్ భారత జాగృతి రాష్ట్ర కార్యదర్శి అనంతుల ప్రశాంత్, రైతుబంధు సమితి కన్వీనర్ దుర్గయ్య, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు సాయిబాబా, సర్పంచుల ఫోరం అధ్యక్షురాలు చిట్టి మాధురి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు నూనె కుమార్, సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షులు స్థానిక సర్పంచ్ ఆరెపల్లి మహాదేవ్ గౌడ్ ఎంపీటీసీ బాలాజీ మాజీ ఎంపీపీ అనంతుల పద్మ , మాజీ ఎంపీపీ బొద్దుల కనకయ్య మంచాల శ్రీనివాస్ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు ఎగుర్ల వెంకటేశం బూర్గుల సురేందర్రావు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీతోనే బీసీల అభివృద్ధి



నవతెలంగాణ-మర్కుక్

బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో రాష్ట్రంలో బీసీల అభివృద్ధి జరిగిందని, సీఎం కేసిఆర్ బీసీల అభ్యున్నతికి ఎంతో కృషి చేస్తున్నారని బీఆర్ఎస్ బీసీ సెల్ మర్కుక్ మండలాధ్యక్షులు మ్యాకల కనకయ్య ముదిరాజ్ అన్నారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే బీసీల అభివృద్ధి జరిగిందని, బీజేపీపార్టీ బీసీలను ముఖ్యమంత్రిని చేస్తామని ఓట్లు వేసుకోవడానికి ఈటెల రాజేందర్ మోసం చేస్తుందన్నారు. బీసీ నాయకులు రాజేశం, బాల్ చంద్రం, తదితరులున్నారు.

కేసీఆర్ విజయాన్ని ఎవరు ఆపలేరు

- ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్‌లో కేసీఆర్ విజయాన్ని ఎవరు ఆపలేరని లక్షపైగా మెజార్టీ వస్తుందని మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, మాజీ డిసిసిబి చైర్మన్ ఎలక్షన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. మంగళవారం గజ్వేల్ మండలం బురుగుపల్లి గ్రామంలో సర్పంచ్ విజయ వర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో బూరుగుపల్లి గులాబీ మయంగా మారింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఎన్నికల ప్రచార సభలో వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ విజయం ఖాయమైందన్నారు. బీజేపీ, కాంగ్రెస్ నాయకుల మాటలు ప్రజలు నమ్మరని అభివృద్ధి ప్రధాత కేసీఆర్ ను మూడోసారి గెలిపించి ముఖ్యమంత్రి చేస్తారన్నారు. గ్రామ గ్రామాన ముఖ్యమంత్రి గెలుపు కోసం అన్ని సామాజిక వర్గాలు ఏకగ్రీవ తీర్మానాలు చేస్తున్నాయని ఇందులో బాంగనే బూరుగుపల్లి గ్రామంలో అన్ని సామాజిక వర్గాలు సర్పంచి విజయవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఏకగ్రీవ తీర్మానాలు చేశారన్నారు. బయ్యారం, అనంతరావుపల్లి, సింగాటం, దాచారం తదితర గ్రామాల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ గెలుపు కోసం ప్రచారం నిర్వహించామన్నారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అమరావతి, జడ్పిటిసి మల్లేశం, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు చంద్రమోహన్ రెడ్డి, బయ్యారం సర్పంచ్ మద్దూరు శ్రీనివాస్ రెడ్డి, బురుగుపల్లి సర్పంచ్ విజయ వర్ధన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బెండ మధు, మండల ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు పార్టీ కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

జోరుగా హుషారుగా బీఆర్ఎస్ ప్రచారం





నవతెలంగాణ-దుబ్బాక

పురపాలిక పరిధిలోని లచ్చపేట 10,11,12 వార్డుల్లో బీఆర్ఎస్ మున్సిపల్ ఇంచార్జ్ గుండు భూపేష్, మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి ఆధ్వర్యంలో కౌన్సిలర్లు కూరపాటి బంగారయ్య,నందాల శ్రీజ శ్రీకాంత్, బట్టు యాదమ్మ ఎల్లంలతో కలిసి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డికి మద్దతుగా మంగళవారం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. కౌన్సిలర్లు పల్లె మీన, పులిగారి కల్పన, ఆస సులోచన, బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షులు పల్లె వంశీకృష్ణ గౌడ్, దొమ్మాట భూపాల్, వడ్లకొండ శ్రీధర్, బండిరాజు, హార్డ్ వర్కర్ పండు, మహేష్, బీఆర్ఎస్ 10,11 వార్డుల అధ్యక్షులు రాంప్రసాద్ గౌడ్, ఆస రవి పాల్గొన్నారు.

మంత్రి హరీశ్ రావుకు మద్దతు ప్రకటించిన ముదిరాజ్ సంఘాలు



నవతెలంగాణ-సిద్ది పేట

మంత్రి హరీష్‌రావుకు తమ పూర్తి మద్దతు ఉంటుందని 14 ,17వ వార్డులకు చెందిన ముదిరాజ్ సంఘం నాయకులు మంగళవారం తమ మద్దతు పత్రాన్నీ సిద్ధిపేట మున్సిపల్ వైస్ చైర్మన్ కనకరాజు, కౌన్సిలర్ ఆలకుంట మహేందర్, సిద్ధిపేట 20 సంఘాల ముదిరాజ్ అధ్యక్షులు మిద్దె రవీకి అందించారు. ఈ సందర్భంగా మిద్దె రవి మాట్లాడుతూ ముదిరాజుల అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేసిందన్నారు. మంత్రి హరీశ్‌రావు సిద్ధిపేట పట్టణాన్ని రాష్ట్రానికి రోల్ మాడల్‌గా తయారు చేశారన్నారు. ముదిరాజుల అందరూ ఐక్యంగా మంత్రి హరీశ్ రావుకు ఓటు వేసి 1,50,000 మెజార్టీతో గెలిపించుకుందామని అన్నారు. సిద్ధిపేట ముదిరాజ్ జేఏసీ టౌన్ అధ్యక్షులు చెంది శ్రీనివాస్, జేఏసీ నాయకులు పడిగే ప్రశాంత్, సుతరి రాజు, జిల్లెల్ల సుధాకర్, తోడెంగల నవీన్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-జగదేవపూర్

మండల పరిధిలోని అలిరాజపేట నిర్మల్‌నగర్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పనుగట్ల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఇంచార్జ్ రాష్ట్ర బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ శర్మ ప్రచారంలో పాల్గొన్నారు. మండల ఇంచార్జ్ రాధాకృష్ణ శర్మ, జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి పథకాలపై ప్రజలకు వివరించారు. కళ్యాణ లక్ష్మీ , షాదీముబారక్, రైతు బంధు, రైతు బీమా, కేసీఆర్ కిట్, రంజాన్ తోఫా, బతుకమ్మ చీరెలు, భూమి సమస్యలు లేకుండా ధరణి లాంటి అనేక పథకాలను మన కేసీఆర్ ప్రవేశపెట్టారన్నారు. ప్రచారంలో బీఆర్ఎస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, ఎంపిపి బాలేశం గౌడ్, పిఏసీఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ గుండ రంగారెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు రాచర్ల నరేష్, స్థానిక సర్పంచ్ శ్యామల రాజు, ఎంపీటీసీ రమ్యరవి, ఎంపీటీసీల ఫోరమ్ మండల అధ్యక్షులు కావ్య దర్గయ్య, జిల్లా అధ్యక్షులు కిరణ్ గౌడ్, మహిళా విభాగం మండల అధ్యక్షురాలు కవిత శ్రీనివాస్ రెడ్డి, జిల్లా యూత్ నాయకులు సంతోష్ రెడ్డి, ఎఎంసి వైస్ చైర్మన్ ఉపేందర్ రెడ్డి , డైరెక్టర్ యాదగిరి, కొండపోచమ్మ ఆలయ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,మాజీ సర్పంచ్ జగదేవపూర్ కర్ణాకర్, జిల్లా నాయకులు వేణుగోపాల్ రెడ్డి, స్థానిక నాయకులు మధుసూదన్ రెడ్డి, కృష్ణ, బాపు రెడ్డి, యాదగిరి, నర్సయ్య మల్లేష్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన మాజీ కౌన్సిలర్



నవతెలంగాణ - మెదక్

మెదక్ పట్టణానికి చెందిన బీఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ మున్సిపల్ కౌన్సిలర్ బట్టి సులోచన, కుమారుడు సాయి మోహన్, ప్రముఖ న్యాయవాది పవన్ శ్రీకర్ రావు లు మెదక్ మాజీ మున్సిపల్ కౌన్సిలర్ కొండన్ సురేందర్ గౌడ్ ఆధ్వర్యంలో మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ లో చేరిన వారికి హన్మంతరావు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యే హన్మంతరావు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ నాయకుల మాయమాటలను నమ్మకుండా కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్నారన్నారు. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమని ధీమా వ్యక్తంచేశారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సతీష్ కుమార్‌కు గెలుపు ఖాయం



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

ఎమ్మెల్యే సతీష్ కుమార్‌కు మరోసారి ఎమ్మెల్యేగా గెలుపొంది హ్యాట్రిక్ కొట్టడం ఖాయమని గ్రామసర్పంచ్ తోడేటి రమేష్ అన్నారు. మంగళవారం పందిళ్ళ గ్రామంలో వార్డుల వారిగా ఇంటింటి ప్రచారం చేపట్టారు. గ్రామాలలో సతీష్ కుమార్ చేసిన అభివృద్ధితో ఆదర్శ గ్రామాలుగా నిలుస్తున్నాయన్నారు. గ్రామం అభివృద్ధి కోసం నిధులను కేటాయించి ఎమ్మెల్యే సతీష్ కుమార్ ఎంతో కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు అల్మల్ల రాజిరెడ్డి, అలమల్ల ప్రభాకర్ రెడ్డి, బొమ్మగాని చంద్రమౌళి, నార్లపురం రమేష్, కాశి వేణి గణేష్, వేముల శ్రీనివాస్, బొమ్మని మధుకర్, బొమ్మగాని నారాయణ, వనేష్ పాల్గొన్నారు.

పల్లా గెలుపు కోసం కొమురవెల్లి మల్లన్నకు ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-మద్దూరు: జనగామ నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి భారీ మెజార్టీతో గెలవాలని మద్దూరు బీఆర్ఎస్ నాయకులు మంతెన భరత్ రెడ్డి, పోతుగంటి శ్రీకాంత్, చల్లా ప్రణయ్ రెడ్డి, ముస్త్యాల ప్రవీణ్‌లు కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

వాహనాలు ఢీకొని ఒకరు మృతి

నవతెలంగాణ-మిరుదొడ్డి



ప్రమాదవశత్తు ఎదురెదురుగా వస్తున్న కారు, ద్విచక్ర వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండలం లింగుపల్లి గ్రామ శివారులో చోటు చేసుకుంది. మల్లుపల్లి గ్రామానికి చెందిన గొడుగు యాదయ్య మిరుదొడ్డి నుంచి పనులు పూర్తి చేసుకుని మల్లుపల్లి వెళ్తున్న క్రమంలో దుబ్బాక మండలం లచ్చపేట గ్రామానికి చెందిన ఉల్లింగల బాబు గజ్వేల్ నుంచి మిడిదొడ్డి మీద వస్తున్న క్రమంలో కూడవెల్లి వాగు వద్ద బైకును ఢీకొడంతో యాదగిరికి తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం స్థానికులు 108 సాయంతో సిద్దిపేట ఏరియా ఆసుపత్రి తరలిస్తుండగా మార్గమధ్యలో యాదగిరి మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. మృతుని భార్య పద్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని మిరుదొడ్డి ఎస్ఐ నరేష్ తెలిపారు. కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామ సర్పంచ్ సిద్ది భారతి భూపతి గౌడ్ కోరారు.

గజ్వేల్‌లో కేసీఆర్ గెలుపు ఖాయం

మండల పార్టీ అధ్యక్షులు పురం మహేశ్వర్‌ముదిరాజ్

నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)



గజ్వేల్ నియోజకవర్గంలో ప్రజలంతా కేసీఆర్ వైపే ఉన్నారని తిరిగి భారీ మెజారిటీతో మూడో సారి గెలుపు ఖాయమని మనోహరాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పురం మహేశ్వర్ ముదిరాజ్ పేర్కొన్నారు. మంగళవారం పార్టీ నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజక వర్గంలో మూడో సారీ భారీ మెజారిటీతో గెలిపించుకునేందుకు ప్రజలంతా సిద్దంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ యంజాల విఠల్‌రెడ్డి, నాయకులు పురం రవిముదిరాజ్, కూచారం సర్పంచ్ జక్కిడి నరెందర్‌రెడ్డి (బుల్లెట్‌రాజు), నాయకులు పొట్టొల్ల వెంకట్‌గౌడ్, భిక్షపతిగౌడ్, ఆత్మా కమిటీ డైరెక్టర్ బండారు భిక్షపతి, సాయిగౌడ్ పాల్గొన్నారు.

నేను మీ బిడ్డను ఓట్లు వేసి గెలిపించండి

నర్సాపూర్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి మురళి యాదవ్

నవతెలంగాణ-వెల్దుర్తి



జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీసీ బిడ్డ నైన తనను ఓట్లు వేసి గెలిపించుకుంటే బీసీ వర్గమైన సబ్బండ వర్గాల బతుకులు మారు తాయని నర్సాపూర్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రోళ్ల మురళీధర్ యాదవ్ అన్నారు. మంగళవారం మండల పరిధిలో పలు గ్రామాల్లో బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు చెంది నరసింహులు, జిల్లా నాయకుడు శ్రీనివాస్ గౌడ్, శేఖర్ గౌడ్, బూతు లెవల్ అధ్యక్షులతో కలిసి ఇంటింట ప్రచారాన్ని నిర్వహించారు. అందులో భాగంగానే చేరిలా పెద్దాపూర్ హస్తాల్పూర్ గ్రామాల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భారీ ఎత్తున బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ప్రజలనుద్దేశించి మాట్లాడారు. నర్సాపూర్ నియోజకవర్గంలో ఇప్పటివరకు ఎమ్మెల్యేలుగా అగ్రవర్ణాలకు చెందిన వ్యక్తులే రాజ్యమేలుతున్నారన్నారు. దీంతో గ్రామాల్లోని బడుగు బలహీన వర్గాల ప్రజలు ఏ మాత్రం అభివృద్ధికి నోచుకోక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఇప్పటికైనా బడుగు బలహీన వర్గాలకు చెందిన తనను గెలిపిస్తే నర్సాపూర్ నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండి ఏ సమస్య వచ్చినా తీరుస్తానన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం నుంచి వచ్చే నిధులను నర్సాపూర్‌కు మళ్ళించి రాష్ట్రంలోనే నర్సాపూర్ నియోజకవర్గాన్ని అగ్రగామిగా నిలుపుతానన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కార్యకర్తలు కార్యకర్తలు పాల్గొన్నారు.

మండలంలో ఇంటింటా కాంగ్రెస్ ప్రచారం



నవతెలంగాణ -వెల్దుర్తి

మండల పరిధిలో దామరంచ అక్కంపల్లి ధర్మారం గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆవుల రాజిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవడానికి మంగళవారం ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాల గురించి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పథకాలను తూచా తప్పకుండా అమలు పరుస్తారన్నారు. ఇందిరమ్మ పథకం కింద మంజూరైన ఇండ్లు ఇప్పటికీ చెక్కుచెదరలేదన్నారు. నిరుపేదలు ఇప్పటి వరకు అవే ఇళ్లలో నివసిస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించి, నర్సాపూర్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, రాష్ట్ర ఫిషర్మెన్ కార్యదర్శి తలారి మల్లేష్ సీనియర్ నాయకులు అన్వేష్ పోతిరెడ్డి వెంకట్రెడ్డి మండల యూత్ అధ్యక్షుడు మహేష్ యాదవ్ తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-తొగుట

ప్రభుత్వ సంక్షేమ పథకాలు బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి గెలుపునకు నాంది అని సర్పంచ్ సిరినేని గోవర్ధన్ రెడ్డి, ఎంపీటీసీ వేల్పుల స్వామి, కోఆప్షన్ సభ్యులు ఎండి కలిమోద్దీన్ అన్నారు. మంగళవారం మండలంలోని ఎల్లారెడ్డిపేట గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కొత్త ప్రభాకర్ రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు.

నవతెలంగాణ-గజ్వేల్

ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో అన్ని వార్డుల్లో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 20 వార్డుల్లో స్థానిక కౌన్సిల్ సభ్యుల ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అభివృద్ధికి సీఎం కేసీఆర్ ఎంతో కృషి చేశారని మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, వైస్ చైర్మన్ జాకీర్‌తో పాటు కౌన్సి సభ్యులు ప్రచార సభలో పాల్గొన్నారు. కౌన్సిల్ సభ్యులు బొగ్గుల చందు, బాలమణి శ్రీనివాస్ రెడ్డి, మర్కంటి వరలక్ష్మి కనకయ్య, అర్చన శివకుమార్, శ్యామల మల్లేష్ యాదవ్, రజిత గౌడ్, కూరాకుల శ్రీనివాస్, మామిడి విద్య రాణి శ్రీధర్, రహీముద్దీన్, గంగిశెట్టి చందన రవీందర్, అత్తిలి శ్రీనివాస్, సహిన సమీర్, అల్వాల బాలేష్, ఉప్పల మెట్టయ్య, తలకొక్కల భాగ్యలక్ష్మి దుర్గ ప్రసాద్, లక్ష్మి కిషన్ రెడ్డి, గుంటుకు శిరీష రాజు, గోపాల్ రెడ్డి ప్రచారం నిర్వహించారు.

నవతెలంగాణ-తొగుట

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సీఎం కేసీఆర్ తోనే సాధ్యమని సర్పంచ్ సిలివేరి జ్యోతి మల్లారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బక్క కనకయ్య అన్నారు. మంగళవారం మండలంలోని జప్తి లింగారెడ్డి పల్లి గ్రామంలో బీఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఆవిర్భావం అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో అభివృద్ధి చెందిందని అన్నారు. కేసీఆర్ మూడవ సారి ముఖ్యమంత్రి అయితే మరిన్ని సంక్షేమ పథకాలతో పాటు రాష్ట్ర అభివృద్ధి అవుతుందని పేర్కొన్నారు.

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

మండలంలోని పొట్లపల్లి గ్రామంలో మంగళవారం బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే సతీష్ కుమార్ గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం చేపట్టారు. బీఆర్ఎస్ మేనిఫెస్టోను ఇంటింటికి పంచుతూ కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. ఈ



కార్యక్రమంలో కంది రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నరసింహారెడ్డి, నాంపల్లి శంకర్, పాకాల శ్యాంసుందర్ గౌడ్, చుక్క శ్రీనివాస్, కల్లేపల్లి మల్లయ్య, బల్వోజు రాజయ్య, చెప్పాల మల్లయ్య పాల్గొన్నారు.

నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డులలో మాజీ ఎమ్మెల్సీ పాతూరి సుధాకర్ రెడ్డి, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్ సి రాజమౌళి గుప్తా స్థానిక కౌన్సిలర్లతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అనేక రకాల సంక్షేమలు అవినీతి లేకుండా గడప గడపకు అందిస్తున్న సీఎం కేసీఆర్‌కు అందరు రుణపడి ఉండాలన్నారు. భారతదేశంలోని బీజేపీ పాలిత రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్రం అందిస్తున్న సంక్షేమ పథకాలు లేవని, సీఎం తెలంగాణ రాష్ట్ర ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని అన్ని రకాల ప్రణాళికాలతో దూరదృష్టతో అనేక రకాల సంక్షేమ ఫలాలను నేరుగా అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ జక్కి ఉద్దీన్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఎన్నికల ప్రచార సామాగ్రి పరిశీలన

నవతెలంగాణ-నార్సింగి



మండల పరిధిలోని వల్లూరు గ్రామంలో బీఆర్ఎస్ నాయకుల ఎన్నికల ప్రచార సామాగ్రిని ఎన్నికల కమిషన్ ఏర్పాటు చేసిన ప్రత్యేక బృందం (ఎఫ్ఎస్టి) సభ్యులు పరిశీలించారు. ఎఫ్ఎస్‌టీ సభ్యుడు వీ. శ్రీనివాస్ తన బృందంతో బీఆర్ఎస్ పార్టీ కర పత్రాలు పరిశీలించి, వాటిని ముద్రించిన ప్రింటింగ్ ప్రెస్ వివరాలను నమోదు చేసుకున్నారు. అనంతరం శ్రీనివాస్ మాట్లా డుతూ ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మోడల్ కండక్ట్ కోడ్ (ఎంసీసి)ను అతిక్రమించినట్లయితే వాటిని చిత్రీకరించి ఎన్నికల కమిషనర్‌కు ఫిర్యాదు చేయాల్సి ఉంటుందన్నారు. ఒక ఎమ్మెల్యే అభ్యర్థికి ఎన్నికల కొరకు ఖర్చు రుసుమును రూ.40 లక్షల వరకు పరిమితి ఉందని, ఎన్నికల శాఖ అధ్యక్షతన ప్రత్యేక బృందాలు ఎన్నికల ప్రచారంపై నిఘా ఉంచాయన్నారు. ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా చర్యలు తీసుకుని, ప్రజలు నిర్భయంగా, స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునేలా చేయాలని తమకు ఆదేశాలున్నాయన్నారు.

మండలంలో కాంగ్రెస్ అభ్యర్థి ప్రచారం

నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని జడ్ చెరువు తండా, బచ్చురాజు పల్లి, శౌకత్ పల్లి, తిప్పనగుల్ల, నార్లపూర్, వెంకటాపూర్, గ్రామాలలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మైనంపల్లి రోహిత్ రావు ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. పలువురు కాంగ్రెస్ పార్టీలో డప్పు సప్పులతో పూల వర్షం కురిపిస్తూ ఘనంగా స్వాగతం పలికారు. ఏ గ్రామంలో చూసిన ప్రజలు నీరాజనాలు పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో మెదక్‌లో అభివృద్ధి చేసిందేమీ లేదని, దోచుకోవడమే పనిగా పెట్టుకున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డిపై పోటీ కాదని సిద్దిపేట మంత్రి హరీష్ రావు పోటీ అన్నారు. 24 గంటల కరెంటు విషయంలో అబద్ధపు ప్రచారం చేస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ కల్లబొల్లి మాటలు



నమ్మొద్దన్నారు. బిఆర్ఎస్ పార్టీ మోసపూరిత హామీలను నమ్మొద్దన్నారు. ఈ కార్యక్రమంలోబ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్ రెడ్డి, సుప్రభాత రావు, జిల్లా కార్యదర్శి పంజా మహేందర్, రామచంద్ర గౌడ్, పట్టణ అధ్యక్షులు నసీరుద్దీన్, దాత్రిక మారుతి, రామావత్ వినోద్, ఆకుల బాలయ్య, నరేందర్, ముత్యాల మధుసూదన్ రెడ్డి, మోహన్ రెడ్డి, మహేందర్ రెడ్డి, గోపాల్, నరేష్, వెల్దుర్తి వెంకటేష్ గౌడ్, జాల శ్రీకాంత్, అజయ్, రాజు కాకి రాజయ్య, కరుణాకర్, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

1.50 లక్షల మెజార్టీతో హరీశ్‌రావును గెలిపించాలి

నవతెలంగాణ-నంగునూరు :లక్ష యాభై వేల మెజార్టీతో మంత్రి, బీఆర్ఎస్ అభ్యర్థి తన్నీరు హరీశ్ రావును గెలిపించాలని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఆనగోని లింగం గౌడ్ తెలిపారు. మంగళవారం నంగునూరు మండలంలోని ఖాతా గ్రామంలో గ్రామ బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. సిద్దిపేట ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి హరీశ్ రావుకు గతంలో కంటే ఎక్కువ మెజారిటీ రావాలన్నారు. ముదిరాజు, ఎస్సీ కులస్తులు బీఆర్ఎస్ కే తమ మద్దతు అంటూ తీర్మాన పత్రం అందజేశారు. మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, రాష్ట్ర ఆయిల్ ఫామ్ సోసైటీ ఉపాధ్యక్షులు ఎడ్ల సోమిరెడ్డి, గ్రామ సర్పంచ్ చల్ల దశమంత్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కోమాండ్ల రాంచంద్రా రెడ్డి, ఆరెపల్లి రాములు, రాజయ్య, మహిపాల్ రెడ్డి, భగవాన్ రెడ్డి, వాణిప్రసాద్ పాల్గొన్నారు.

గజ్వేల్‌లో మతతత్వ పార్టీకి చోటు లేదు

నవతెలంగాణ-గజ్వేల్ : నియోజకవర్గంలో మత తత్వ పార్టీ బీజేపీకి చోటు లేదని తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి అన్నారు. మంగళవారం గజ్వేల్‌లో ఓ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన నిర్వాసితుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మతతత్వ పార్టీ బీజేపీ అధికారంలోకి వచ్చేది లేదన్నారు. కాంగ్రెస్, బీజేపీలకు ప్రజలు తగిన బుద్ధి చెప్తారన్నారు. ప్రతిపక్ష పార్టీలకు డిపాజిట్లు కూడా రావన్నారు. వర్గల్ ఎంపీపీ లతా రమేష్ గౌడ్, సింగిల్ విండో చైర్మన్ రామకృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ బాల్రెడ్డి, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు వెంకటేష్, యువజన జిల్లా అధ్యక్షుడు నాగరాజు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి సహాయం

నవతెలంగాణ-మద్దూరు : మండలంలోని గాగిల్లాపూర్ గ్రామానికి చెందిన ఉల్లెంగల దామయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో గాగిల్లాపూర్ రాజకీయ చర్చ వేదిక వాట్సాప్ గ్రూప్ ద్వారా తెలుసుకుని మృతుని కుటుంబానికి రూ.21,500 ఆర్థిక సహాయం అందించారు. ఆర్థిక సాయం అందించిన ప్రతి ఒక్కరికి రాజకీయ చర్చ వాట్సాప్ గ్రూప్‌సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు

నామినేషన్‌కు తరలిన బీజేపీ నాయకులు

నవతెలంగాణ-జగదేవపూర్ : మండల వ్యాప్తంగా బీజేపీ పార్టీ నాయకులు, ముదిరాజులు గజ్వేల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఈటెల రాజేందర్ నామినేషన్‌కు పెద్ద సంఖ్యలో బయలుదేరి వెళ్లారు.బీజేపీ నాయకులు కొంపల్లి కనకయ్య మాట్లాడుతూ ఈటెల రాజేందర్ విజయానికి కృషి చేస్తామన్నారు. తరలి వెళ్లిన వారిలో రాజు, బాలనర్సయ్య, జహంగీర్, సూరమ్మ, పోచమ్మ కలమ్మ ఉన్నారు.

బీఆర్ఎస్ పార్టీపై గాడి పల్లి ప్రభావం

నవతెలంగాణ-గజ్వేల్ : నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీపై మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ ప్రభావం కనిపిస్తుంది. ఇటీవల బీఆర్ఎస్ నుంచి బీజేపీలో చేరిన గాడిపల్లి భాస్కర్ తనకున్న పరిచయాలతో బీఆర్ఎస్ కార్యకర్తలను, నాయకులను, ప్రజాప్రతినిధులను తమ వైపు తిప్పుకొస్తున్నారు. మంగళవారం బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ నామినేషన్‌కు పూర్తి స్థాయిలో బీఆర్ఎస్ కార్యకర్తలు, పార్టీ ముఖ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు భారీగా కదిలి వచ్చారు. అధికార పార్టీ నాయకులు గాడిపల్లి భాస్కర్‌ను పార్టీ నుంచి దూరం పెట్టడంతో ఈ ప్రభావం చూపిందని స్థానిక రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షునిగా యాదగిరి

నవతెలంగాణ-సిద్దిపేట : సిద్దిపేట నియోజకవర్గానికి చెందిన విద్యార్థి నేతలైన మెరుగు మహేష్‌ను సిద్దిపేట నియోజకవర్గ యూత్, విద్యార్థి విభాగాల ఎన్నికల సమన్వయ కర్తగా , కంకటి నవీన్ గౌడ్‌ను విద్యార్థి విభాగం రాష్ట్రం ఉపాధ్యక్షులుగా సీనియర్ విద్యార్థి విభాగం నాయకుడు రెడ్డి యాదగిరి ముదిరాజ్‌ను విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షునిగా మంత్రి హరీశ్‌రావు నియమించారు. ఈ సందర్భంగా పార్టీ, విద్యార్థి, యువత బలోపేతానికి కృషి చేయాలని, వారిని అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. తమపై నమ్మకంతో బాధ్యతను అప్పగించిన మంత్రికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

9 ఏళ్లలో చేయని అభివృద్ధి రెండున్నరేళ్లలో చేశా

నవతెలంగాణ-దుబ్బాక : 9 ఏళ్లలో చేయని అభివృద్ధి రెండున్నరేళ్లలో చేశానని, మరోసారి ఆశీర్వదిస్తే దుబ్బాక రూపు రేఖలు మారుస్తానని ఎమ్మెల్యే రఘునందన్ రావు అన్నారు. ఎమ్మెల్యే రఘునందన్ రావు, బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి సంబిత్ పాత్రతో కలిసి మంగళవారం నామినేషన్ వేశారు. అనంతరం ఛత్రపతి శివాజీ విగ్రహం నుంచి దుబ్బాక పురవీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించారు. బీజేపీ నాయకులు అంబటి బాలేష్ గౌడ్, కిష్టమ్మ, సుభాష్ రెడ్డి, ఎస్ఎన్ చారి, సుంకోజి ప్రవీణ్ కుమార్, మచ్చ శ్రీనివాస్, పుట్ట వంశీ, తదితరులు పాల్గొన్నారు.